News Daily
ఎడిటర్ : B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

# CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website cknewstv.in

సంపుటి : 02 | సంచిక :60 | ఖమ్మం | బుధవారం, ఏప్రిల్ 17, 2024 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad



# కల్యాణ వైభోగమే!

## నేడు భద్రాద్రిలో శ్రీ సీతారాముల కల్యాణం

## మిథిలా స్టేడియంలో అన్ని ఏర్పాట్లు పూర్తి

## ప్రభుత్వం తరఫున పట్టు వస్త్రాలు సమర్పించనున్న సీఎస్ శాంతికుమారి

## వేడుక ప్రత్యక్ష ప్రసారానికి ఈసీ అనుమతి

## రేపు శ్రీరామ మహాపట్టాభిషేకం

సీకే న్యూస్ హైదరాబాద్ : భద్రాచల క్షేత్రంలో మహా కమనీయ ఘట్టం.. రాములోరు, సీతమ్మ కల్యాణమే! ఆ శుభ ముహూర్తం వచ్చేసింది. బుధవారమే సీతారాముల కల్యాణం! శ్రీరామ నవమి సందర్భంగా ఈ మహాద్భుత ఘట్టాన్ని వీక్షించేందుకు తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు భద్రాచలానికి చేరుకుంటున్నారు. లోక్‌సభ ఎన్నికల కోడ్ ఉండటంతో కల్యాణ మహోత్సవానికి సీఎం రేవంత్ రెడ్డి భద్రాచలం వెళ్లడం లేదు. కల్యాణం సందర్భంగా స్వామివారికి రాష్ట్ర ప్రభుత్వం తరఫున సీఎస్ శాంతికుమారి ముత్యాల తలంబ్రాలు, పట్టు వస్త్రాలను సమర్పించనున్నారు. శ్రీరామ నవమి సందర్భంగా శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయాన్ని విద్యుద్దీపాలతో అలంకరించారు. కల్యాణ వేడుక జరిగే మిథిలా స్టేడియంలో శిల్పకళాశోభితమైన మండపాన్ని చక్కగా అలంకరించారు. ఎండలు, ఉక్కబోతతో భక్తులు ఇబ్బందులు పడకుండా స్టేడియంలో 50 టన్నుల ఏసీతో పాటు, వంద కూలర్లు, 270 ఫ్యాన్లు ఏర్పాటు చేశారు. బుధవారం ఉదయం 10.30 గంటలకు తిరుకల్యాణ మహోత్సవం ప్రారంభమవుతుంది. మధ్యాహ్నం అభిజిత్ లగ్నంలో కల్యాణం నిర్వహిస్తారు. కల్యాణ వేడుకలో భాగంగా మంగళవారం రాత్రి ఎదుర్కోలు ఉత్సవం సంప్రదాయబద్ధంగా సాగింది. ప్రభుత్వం తరఫున స్వామి వారికి శాంతి కుమారి దంపతులు పట్టువస్త్రాలు సమర్పించారు. దేవాదాయ శాఖ తరఫున ముఖ్యకార్యదర్శి శైలజరామయ్యర్ పట్టువస్త్రాలు అందజేశారు. కల్యాణ మహోత్సవం సందర్భంగా భక్తుల కోసం 2.50 లక్షల లడ్డూలను దేవస్థానం అధికారులు సిద్ధం చేశారు. వీటిని 19 ప్రసాద విక్రయ కౌంటర్ల ద్వారా వీటిని విక్రయించనున్నారు. మిథిలా స్టేడియంలోనే గురువారం శ్రీరామమహాపట్టాభిషేకం నిర్వహించనున్నారు. స్వామివారి కల్యాణం, పట్టాభిషేకాన్ని తిలకించేందుకు భద్రాద్రి తరలివచ్చే భక్తుల కోసం ఏర్పాట్లపై అధికారులతో సీఎస్ శాంతికుమారి భద్రాచలం ఐటీడీఏ కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. కల్యాణం సందర్భంగా కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్‌రాజ్ పర్యవేక్షణలో 1,800మందికి పైగా పోలీసులు బందోబస్తు నిర్వహించనున్నారు. వివరాలు 2లో..



# ఏడాది కూడా ఉండదు

- లిల్లీపుట్‌గాళ్ల ప్రభుత్వం ఇది.. ముఖ్యమంత్రే జంప్ చేస్తాడేమో
- మేం కట్టిన అంబేద్కర్ విగ్రహం వద్ద జయంతిరోజు ఒక్క పువ్వు కూడా పెట్టలేదు
- సిగ్గు లేకుండా సచివాలయంలో కూర్చున్నారు.. లిల్లీపుట్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భాషేమిటి!?
- పోలీసుల అరాచకాలను రికార్డు చేస్తున్నాం.. మళ్లీ అధికారంలోకి వస్తాం.. మీ సంగతి చూస్తాం
- మేం గెలవకపోతే మీకే నష్టం.. బీఆర్ఎసకు నష్టం లేదు..

## సుల్తాన్‌పూర్ సభలో మాజీ సీఎం కేసీఆర్

సీకే న్యూస్ హైదరాబాద్ : "కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది కూడా ఉండేలా లేదు. కాంగ్రెసలోని ఎమ్మెల్యేలే బీజేపీలో కలిసే పరిస్థితులు ఉన్నాయి. ఎవరు ఎప్పుడు బీజేపీలో చేరతారో తెలియదు. స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డే జంప్ కొడతారేమో తెలియదు. ఇటువంటి పరిస్థితుల్లో ఎవడు ఎవనికి బీ-టీమో ఆలోచించుకోవాలి" అని బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ వ్యాఖ్యానించారు. తమకేమీ ఓర్వలేనితనం లేదని, ఐదేళ్లూ ఈ ప్రభుత్వం ఉండాలని కోరుకుంటున్నామని అన్నారు. అప్పుడే నలుపేందో తెలుపేందో ప్రజలకు తెలుస్తుందన్నారు. పాలిచ్చే బర్రెను వదిలి దున్నపోతును తెచ్చుకున్నట్టు లిల్లీపుట్‌గాళ్లకు అధికారం ఇచ్చారని వ్యాఖ్యానించారు. తన గుడ్లు పీకి ఆడుకుంటామని, తనను పండబెట్టి తొక్కుతానని, ముడ్డి మీద చెడ్డీ లేకుండా గుంజుకుంటామని లిల్లీపుట్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడడం ఏమిటని మండిపడ్డారు. ముఖ్యమంత్రి అయి ఉండి అలా మాట్లాడడం ఏమిటంటూనే.. తాను ఏ రోజైనా ఇలాంటి భాష వాడానా? అని ప్రశ్నించారు. పోలీసుల తీరుపైనా కేసీఆర్ మండిపడ్డారు. పోలీసులు అరాచకాలను బంద్ చేయాలని, గ్యారంటీగా మళ్లీ తాము అధికారంలోకి వస్తామని, అప్పుడు వాళ్ల సంగతి చూస్తామని హెచ్చరించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సంగారెడ్డి జిల్లా సుల్తాన్‌పూర్ వద్ద మంగళవారం వివరాలు 2లో..



# గల్ఫ్ కార్మికులకు ప్రత్యేక బోర్డు!



- సమస్యల పరిష్కారానికి ప్రత్యేక వ్యవస్థ
- సెప్టెంబరు 17లోగా ఏర్పాటు చేస్తాం
- ఇప్పటికే పాలసీ ముసాయిదా సిద్ధం
- ఏజెంట్ల మోసాలు అరికట్టేందుకు చర్యలు
- గల్ఫ్ కార్మిక సంఘాల నేతలతో సీఎం రేవంత్‌రెడ్డి
- కాంగ్రెస్ పార్టీలో చేరికల జాతర
- హస్తం గూటికి వేణుగోపాలాచారి
- రాజేశ్వర్‌రావు, రంగారెడ్డి డీసీసీబీ చైర్మన్ సత్తయ్య..

సీకే న్యూస్ హైదరాబాద్ : తెలంగాణ నుంచి గల్ఫ్, ఇతర దేశాలకు వలస వెళ్లే కార్మికుల రక్షణ, సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కార్యాచరణ సిద్ధం చేస్తున్నామని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివరాలు 2లో..

# కృష్ణా జిల్లాలో నేడు చంద్రబాబు, పవన్ కల్యాణ్ ఉమ్మడి ప్రచారం...



- బుధవారం నాడు రెండు సభల్లో పాల్గొననున్న చంద్రబాబు, పవన్
- మధ్యాహ్నం 3 గంటలకు పెడనలో ప్రజాగళం సభ
- రాత్రి 7 గంటలకు మచిలీపట్నంలో వారాహి విజయభేరి సభ

వివరాలు 2లో..

# జగన్ కు తన, మన అనే తేడా లేదు




- అధికారమే పరమావధిగా జగనాసుర రక్తచరిత్ర కొనసాగుతోందన్న లోకేశ్
- సానుభూతి కోసం బాబాయ్ ని లేపేశాడని వ్యాఖ్యలు
- కోడికత్తి డ్రామాతో దళితులను బాధించాడని వెల్లడి
- ఇప్పుడు గులకరాయి డ్రామాకు తెరలేపాడని విమర్శలు

సీకే న్యూస్ హైదరాబాద్ : టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ సీఎం జగన్ పై విమర్శనాస్త్రాలు సంధించారు. రాష్ట్రంలో అధికారమే పరమావధిగా జగనాసుర రక్తచరిత్ర సాగుతోందని... జగన్ కు తన, మన అనే తేడా తెలియదని అన్నారు. నాడు సానుభూతితో సీఎం పీఠం దక్కించుకోవాలని బాబాయ్ ని లేపేశాడని, కోడికత్తి వివరాలు 2లో..

## ఛత్తీస్ గఢ్ లో భారీ ఎన్ కౌంటర్...

# 29 మంది మావోల మృతి



- కాంకేర్ జిల్లాలో కాల్పుల మోత
- పక్కా సమాచారంతో కూంబింగ్ చేపట్టిన భద్రతా బలగాలు
- కాల్పులు ప్రారంభించిన నక్సల్స్
- దీటుగా స్పందించిన బీఎస్ఎఫ్, డీఆర్జీ దళాలు

వివరాలు 2లో..

# ఏడాది కూడా ఉండదు

- మొదటి పేజి తరువాయి

సాయంత్రం మెదక్, జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గాల ప్రజా ఆశీర్వాద సభలో కేసీఆర్ ప్రసంగించారు. "ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా 125 ఫీట్ల అంబేడ్కర్ విగ్రహాన్ని హైదరాబాద్‌లో ఏర్పాటు చేసుకున్నాం. కానీ, ఆ మహనీయుని జయంతి రోజున ఈ లిల్లీపుట్ గాళ్ల ప్రభుత్వం ఆ విగ్రహం వద్దకు పోలేదు. ఒక్క పువ్వు కూడా పెట్టలేదు. పూలమాల వేయలేదు. అంజలి ఘటించలేదు. ఇంత అహంకారమా? కండకావరమా? అజ్ఞానమా? ఆ విగ్రహం వద్దకు ఎవరూ వెళ్లకుండా ప్రహరీకి తాళం వేశారు. అలా అయితే.. సచివాలయం కూడా ఆ మహనీయుని పేరిటే ఉంది. మరి సిగ్గు లేకుండా సచివాలయానికి వెళ్లి ఎలా కూర్చుంటున్నారు. యాదగిరిగుట్టను బీఆర్ఎస్సే తీర్చిదిద్దింది. అక్కడికి ఎందుకు పోతున్నారు!?" అని ప్రశ్నించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ రెండు ఎంపీ సీట్ల కంటే ఎక్కువ రావని అన్ని సర్వే రిపోర్టులు చెబుతున్నాయన్నారు.

**బీఆర్ఎస్ గెలవకపోతే మీకే నష్టం**

తమ ప్రభుత్వ హయాంలో ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు మెరుగైన పీఆర్సీ ఇచ్చామని, భారీగా వేతనాలు చెల్లించామని, సమాజంలో సముచిత గౌరవం కల్పించామని, కాంగ్రెస్ ప్రభుత్వంలో ఏం జరుగుతోందో ఒక్కసారి ఆలోచించాలని ఉద్యోగులు, ఉపాధ్యాయ సంఘాలకు కేసీఆర్ విజ్ఞప్తి చేశారు. "కాంగ్రెస్ హామీలు నెరవేర్చాలంటే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలిచి తీరాలి. లేకపోతే మీరే నష్టపోతారు. బీఆర్ఎసకు వచ్చే నష్టమేమీ లేదు. 24 గంటలపాటు కరెంట్ సరఫరా కావాలన్నా, 2 లక్షల రూపాయల రుణ మాఫీ అమలు చేయాలన్నా, మీ హక్కులు సాధించాలన్నా బీఆర్ఎస్ గెలవాలి" అని వ్యాఖ్యానించారు. గత డిసెంబరు 9న రుణ మాఫీ చేస్తామని, ఆడబిడ్డలకు రూ. 2,500 చెల్లిస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్కటైనా అమలు చేసిందా? అని ప్రశ్నించారు. రైతు బంధు ఇప్పటికీ రాలేదని, బోనస్ ఇస్తామన్న మాట బోగస్సే అయ్యిందని విమర్శించారు.

**పోలీసుల తీరును రికార్డు చేస్తున్నాం**

"మీ డ్యూటీ మీరు చేయండి. అంతేగానీ అతిగా ప్రవర్తించవద్దు" అని పోలీసులను కేసీఆర్ హెచ్చరించారు. అమాయకులను బెదిరించడం, కొట్టడం, తమ పార్టీ ఫ్లెక్సీలు లేకుండా చేయడం ఏమిటని ప్రశ్నించారు. పోలీసుల మితిమీరిన పనులన్నింటినీ రికార్డు చేస్తున్నామన్నారు. పెద్దపల్లి జిల్లా ధర్మారంలో సోషల్ మీడియాలో పోస్టు చేసినందుకు తమ కార్యకర్త మాధవరావుపై దౌర్జన్యం చేసి అరెస్ట్ చేశారని, అతనిపై దౌర్జన్యం చేసిన సీఐ, ఎస్సైలపై చర్యలు తీసుకోవాలని డీజీపీని కోరారు. సభలో మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి, హరీశ్‌రావు తదిరులు ప్రసంగించారు. కాగా, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు కేంద్ర ఎన్నికల సంఘం(ఈసీ) మంగళవారం నోటీసులు జారీ చేసింది. సిరిసిల్లలో కేసీఆర్ తమ పార్టీ నేతలను దుర్భాషలాడారని కాంగ్రెస్ నేత నిరంజన్ ఈసీకి ఫిర్యాదు చేశారు. దీంతో గురువారం ఉదయం 11 గంటలలోగా కేసీఆర్ వివరణ ఇవ్వాలని ఈసీ నోటీసులు జారీ చేసింది.

**రైతాంగ సమస్యల పరిష్కారానికి పోస్టుకార్డు ఉద్యమం**

రైతాంగ సమస్యల పరిష్కారం కోరుతూ పోస్టుకార్డు ఉద్యమం చేపట్టాలని కేసీఆర్ కోరారు. సిద్దిపేట నియోజకవర్గంలో ఇప్పటికే ఈ ఉద్యమం సాగుతోందని, సిద్దిపేటను ఆదర్శంగా తీసుకొని రైతు సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. తమ ప్రభుత్వ హయాంలో ఎక్కడ చూసినా వరి కోతలు సాగేవని, ఇప్పుడు కరెంట్ కోతలు, క్రాప్ హాలీడేలు కనిపిస్తున్నాయని ఎద్దేవా చేశారు. ఎన్నికల కోడ్ ఉన్నా రైతులకు బోనస్ ఇవ్వవచ్చని, తామేమీ ఫిర్యాదు చేయమని, ఒకవేళ ఇబ్బంది అనుకున్నా ఎన్నికలు ముగిసిన మరుసటి రోజైనా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇక, బీజేపీ మనకు అక్కరకు రాని చుట్టమన్నారు. ఆ పార్టీ కేంద్రంలో పదేళ్లు అధికారంలో ఉన్నా ఒక్క మెడికల్ కాలేజ్ కానీ, ఒక్క నవోదయ స్కూల్ గానీ, ఒక్క జాతీయ ప్రాజెక్టు కానీ ఇవ్వలేకపోయిందని విమర్శించారు.

# గల్ఫ్ కార్మికులకు ప్రత్యేక బోర్డు!

- మొదటి పేజి తరువాయి

ప్రకటించారు. ఆయా కార్మికుల కోసం ప్రత్యేకంగా ఓ బోర్డు ఏర్పాటుకు అధ్యయనం జరుగుతోందని వెల్లడించారు. గల్ఫ్ కార్మికుల సమస్యల పరిష్కారానికి సెప్టెంబరు 17లోగా ఓ ప్రత్యేక వ్యవస్థను తీసుకువస్తామని తెలిపారు. అలాగే, గల్ఫ్ వెళ్లే కార్మికులు ఏజెంట్ల చేతిలో మోసపోకుండా ఉండేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. గల్ఫ్ కార్మిక సంఘాల నేతలతో సీఎం రేవంత్ రెడ్డి హైదరాబాద్‌లోని ఓ హోటల్‌లో మంగళవారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గల్ఫ్ కార్మికుల్లో ఉత్తర తెలంగాణ ప్రాంతానికి చెందిన వారే అధికంగా ఉన్నారని అన్నారు. వీళ్లలో కొందరు ఏజెంట్ల బారిన పడి, మరికొందరు యజమానుల చేతిలో ఇరుక్కొని ఇబ్బందులు పడుతున్నారని సీఎం రేవంత్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో గల్ఫ్ దేశాలతో పాటు ఇతర దేశాలకు వెళ్లే కార్మికుల కోసం ప్రత్యేక బోర్డు ఏర్పాటుకు అధ్యయనం జరుగుతుందని చెప్పారు. అలాగే, గల్ఫ్ కార్మికులకు సాయం చేసేందుకు ప్రజాభవన్‌లో ఒక ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటు చేయాలని నిర్ణయించామని అన్నారు. ఓ సీనియర్ ఐఎఎస్ అధికారి ఆధ్వర్యంలో ఈ వ్యవస్థ పని చేస్తుందని తెలిపారు. అలాగే, ఓ టోల్ ఫ్రీ నెంబర్‌ను కూడా అందుబాటులోకి తెస్తామని చెప్పారు. గల్ఫ్ కార్మికుల సమస్యల పరిష్కారానికి సెప్టెంబరు 17 లోగా ఒక వ్యవస్థను అందుబాటులోకి తెచ్చే బాధ్యత తనదని హామీ ఇచ్చారు. ఇందుకోసం ఫిలిప్పీన్స్ దేశం, కేరళ రాష్ట్రంలో అమలులో ఉన్న ప్రవాసీ సంక్షేమ విధానాలను అధ్యయనం చేసి ఒక ముసాయిదాను రూపొందించామని చెప్పారు. ప్రధాన మంత్రి కార్యాలయంలో విదేశీ మంత్రిత్వ శాఖ వ్యవహారాలను ఎనిమిదేళ్ల పాటు పరిశీలించిన శేషాద్రి అనే సీనియర్ అధికారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరుగుతోందన్నారు. ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత గల్ఫ్ కార్మిక సంఘాలను ఆహ్వానించి.. పాలసీ డాక్యుమెంట్‌పై అభిప్రాయ సేకరణ చేపట్టి ముందడుగు వేస్తామని చెప్పారు. గల్ఫ్ కార్మికులకు న్యాయ సహాయం అందించేందుకు అవసరమైన చర్యలు కూడా తీసుకుంటున్నామని వివరించారు. ముఖ్యంగా ఏజెంట్ల చేతిలో జరిగే మోసాల అడ్డుకట్టపై దృష్టి పెట్టామని రేవంత్ రెడ్డి చెప్పారు. ప్రతి ఏజెంటూ రాష్ట్ర ప్రభుత్వం వద్ద తమ పేరు నమోదు చేసుకునేలా చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే, గల్ఫ్ వెళ్లే కార్మికులకు వివిధ అంశాలపై ఓ వారం రోజులు శిక్షణ ఇచ్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని తెలిపారు. రైతు బీమా మాదిరిగా గల్ఫ్ కార్మికులకు కూడా బీమా సౌకర్యం కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. గల్ఫ్ కార్మికుల తరపున పార్లమెంటులో గొంతు వినిపించేందుకు నిజామాబాద్ లోక్‌సభ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి జీవన్‌రెడ్డిని గెలిపించాలని ముఖ్యమంత్రి కోరారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, టీపీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షుడు మహేష్ కుమార్‌గౌడ్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

**బీసీ రాజ్యాధికార సమితి హర్షం**

గల్ఫ్ కార్మికుల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చొరవపై బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షుడు దాసు సురేశ్ హర్షం వ్యక్తం చేశారు. గతంలో 'బొగ్గుబాయి–ముంబాయి–దుబాయి" అంటూ గల్ఫ్ వాసులకు తియ్యటి మాటలు చెప్పిన కేసీఆర్ పదేళ్ల కాలంలో గల్ఫ్ వలస కార్మికులను పట్టించుకోలేదని పేర్కొన్నారు. గల్ఫ్ కార్మికులు వ్యాపారవేత్తలు, పారిశ్రామికవేత్తలు, రాజకీయ నేతలుగా ఎదిగేందుకు సీఎం రేవంత్ రెడ్డి చొరవ తీసుకోవాలని కోరారు. గల్ఫ్ బాధితులను కాపాడేందుకు దుబాయ్ కాన్సులేట్ సౌజన్యంతో రెస్క్యూ టీం ఏర్పాటు చేయాల్సిన అవసరముందన్నారు. అలాగే, బాధిత కుటుంబాల కోసం టోల్‌ఫ్రీ నెంబర్‌ను ఏర్పాటుచేయాలని కోరారు.

# బిఆర్ఎస్ నాచారం ఎన్నికల సన్నాహక సభ

**ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మరియు పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి**

**సి కె న్యూస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ రంజిత్**నాచారం డివిజన్ మల్కాజ్గిరి పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశములో పాల్గొన్న ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి మరియు పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి మరియు ఎన్నికల ఇన్చార్జ్ జహంగీర్ నాచారం డివిజన్ కార్పొరేటర్ శ్రీమతి శాంతి సాయి జన్ శేఖర్ డివిజన్ ప్రెసిడెంట్ మేకల ముత్యంరెడ్డి సీనియర్ నాయకులు మల్లికార్జున్ గౌడ్ మరియు ఇతర నాయకులు కార్యకర్తలు. ఉప్పల్ నియోజకవర్గం నాచారం డివిజన్ టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు చాలా ఉత్సాహంగా పనిచేస్తారని ఎందుకు నిదర్శనం గత ఎన్నికల్లో వచ్చిన మెజారిటీలే అని ఎంపీ అభ్యర్థి తెలియజేశారు. బండారి లక్ష్మారెడ్డి గారి కోసం కృషి చేసినట్లుగానే ఈ ఎన్నికల్లో కూడా మీరంతా కృషి చేయాలని కోరారు. ఉప్పల్ శాసనసభ్యులు



బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ 25 సంవత్సరాలుగా ప్రజాక్షేత్రంలో ఉండి అందరికీ అందుబాటులో ఉంటూ ఇకముందు కూడా మీకు అందరికీ అందుబాటులో ఉండి మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గ సమస్యలపై మీ గొంతుకై రాగిడి లక్ష్మారెడ్డి పనిచేస్తారని భారీ మెజార్టీతో మనం గెలిపించుకోవాలని ఈ సందర్భంగా కార్యకర్తలకు తెలియజేశారు ఈ కార్యక్రమంలో బిఆర్ ఎస్ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# డా.బి.ఆర్.అంబేద్కర్ సేవ రత్న సమాన్ -2024 అవార్డు అందుకున్న....
# "ఉదిత స్వచ్ఛంద సేవ సంస్థ"- అధ్యక్షురాలు పాశం.అలివేలు జనార్ధన్

**సి కే న్యూస్ (సంపత్) ఏప్రిల్ 16** సహారా చారిటబుల్ ట్రస్ట్ రిజిస్ట్రేడ్ బై గవర్నమెంట్ అఫ్ ఇండియా వాళ్లు ఉత్తమ సేవలు అందిస్తున్న వారిని గుర్తించి డా.బి. ఆర్.అంబేద్కర్ సేవ రత్న సమాన్ -24 అవార్డు తో ఉదిత ఇండస్ట్రియల్ ఎడ్యుకేషనల్ సొసైటీ సంస్థను ప్రకటించి సంస్థ యొక్క అధ్యక్షులు శ్రీమతి పాశం. అలివేలు జనార్ధన్ ని ఘనంగా సత్కారించి అవార్డు ను యాదాద్రి భువనగిరి జిల్లా పట్టణ మహనీయుల జయంతి ఉత్సవాల కమిటీ సభ్యుల చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో దళిత ఐక్యవేదిక బట్టు. రామచంద్రయ్య గారు,మాజీ మున్సిపల్ చైర్మన్ బ్ర్రె. జహంగీర్, కౌన్సిలర్ యిరపాక. నర్సంహ్మ,కర్తాల శ్రీనివాస్,ఇటుకల దేవేందర్,మరియు కమిటీ సభ్యులు పాల్గొన్నారు. అవార్డు గ్రహీత శ్రీమతి శ్రీ పాశం అలివేలు జనార్ధన్ మాట్లాడుతూ ఏ సేవలో ఉండే తృప్తి వేరు - సేవ చేసేందుకే సంస్థ ఏర్పాటు ఉదిత ఇండస్ట్రియల్ ఎడ్యుకేషనల్ సొసైటీ పేరిట 2012 సంవత్సరంలో ఏర్పాటు చేశామన్నారు. సమాజం మనకు ఏమి ఇచ్చింది అనేది ముఖ్యం కాదు. పోటీ సమాజానికి మనం ఏమి ఇచ్చాం అన్నది ముఖ్యం. సేవా భావం పెరగాలి. సమాజంలో ఎవరో వచ్చి చెయ్యాలని ఎదురు చూడకుండా నా వంతుగా నేను ఎంతో కొంత సేవ చేసేందుకు సామాజిక ఔన్నత్యాన్ని కాపాడేందుకు మా వంతుగాఏ ఉదిత స్వచ్ఛంద సేవ సంస్థను ఏర్పాటు చేశాం. ఆర్థిక సహకారం లేకపోయినా మా ఖర్చులు తగ్గించుకొని పలు రకాల సి ఎస్ ఆర్ ప్రోగ్రామ్స్, కేంద్ర రాష్ట్ర శిక్షణ పథకాలు మరియు దాతల సహకారంతో సొసైటీని నడిపిస్తున్నాము. పేద విద్యార్థులు, నిరుద్యోగ యువతీ యువకులు కూడా ఉన్నత శిఖరాలు అధిరోహించాలనే నా కోరిక ! అందుకే నిరుద్యోగ యువతకు ఉదిత సొసైటీ



మరియు పాశం ఉద్వాన్ ఫౌండేషన్ తరుపున సహాయం అందిస్తున్నాము. రాష్ట్రంలో గ్రామీణ పట్టణ పరిసర ప్రాంతాలలో ఉన్న నిరుద్యోగ యువతి యువకులకు మరియు మహిళలకు వృత్తి నైపుణ్యం స్వయం ఉపాధి కోర్సులలో ఉచిత శిక్షణ ఇచ్చి ప్రముఖుల చేత ధ్రువపత్రాల అందజేసి జాబ్ మేళలూ నిర్వహించి ఉద్యోగ అవకాశాలు కల్పించి సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ కొరకు స్వతముగా యూనిట్లు పెట్టుకోవడానికి రుణాలు ఇప్పిచ్చి అలాగే మహిళలకు ఉచిత కుట్టుమిషన్లు పంపిణీ చేయడం జరిగింది. అలాగే ప్రజా చైతన్య కార్యక్రమంలో భాగంగా ఉచిత వైద్య శిబిరాలు,రక్తదాన శిబిరాలు నెలకొల్పి ప్రజలకు చేయూత అందించడం జరిగింది. మహిళలకు,విద్యార్థులకు క్రీడలలో ఉత్సాహాన్ని నింపడానికి ప్రతి సంవత్సరం ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేయడం జరిగింది. పర్యావరణ పరిరక్షణ కొరకు హరితహారం లో భాగంగా మొక్కలు నాటడం జరిగింది. ఎయిడ్స్ పై అవగాహన కార్యక్రమం,కరోనా సమయంలో పలు గ్రామాలలో మాస్కులు,కూరగాయలు, పండ్లు పంపిణీ చేయడం జరిగింది. వృద్ధాశ్రమంలో వృద్ధులకు పాలు, పండ్లు పంపిణీ చేయడం జరిగింది. మహిళల పట్ల జరుగుతున్న ఆకృతాల గురించి 'షీ టీం ' అవగాహన కార్యక్రమాలు,అంతర్జాతీయ మహిళల దినోత్సవం సందర్భంగా మహిళలను అధికారులను సన్మానించడం, జాతీయ ప్రముఖుల జయంతి వర్ధంతి కార్యక్రమాలు నిర్వహించడం, మైనార్టీ మహిళలకు ఉచితంగా కుట్టు శిక్షణ మరియు మగ్గం వర్క్ శిక్షణ ఇవ్వడం, బేటి బచావో బేటి పడావో బాలికలను చదివిద్దాం -బాలికలను రక్షిద్దాం అనే కార్యక్రమంలో స్కిల్ డెవలప్మెంట్ అవేర్నెస్ పోగ్రామ్ నిర్వహించడం,డిజిటల్ ఇండియా లో భాగంగా విద్యార్థులకు కంప్యూటర్ శిక్షణ,
స్పోకెన్ ఇంగ్లీష్, కమ్యూనికేషన్ స్కిల్స్,ఆన్ జాబ్ ట్రైనింగ్,ఉచితంగా ట్రైనింగ్ లెర్నర్ కిట్స్, బ్యాగ్స్ పంపిణీ చేయడం ఇలా పలు రకాల నిరుద్యోగ యువతకు మరియు మహిళా సాధికారత కోసం ఎన్నో కార్యక్రమాలు చేయడం జరిగింది. ఈ విధముగా మా సంస్థ చేస్తున్న కార్యక్రమాలకు ఎందరో ప్రశంసలు మరియు అవార్డులు అందజేయడం జరిగింది. అలాగే ఇప్పుడు సహారా చారిటబుల్ ట్రస్ట్ వారు మా సంస్థ ద్వారా చేపట్టిన కార్యక్రమలను గుర్తించి డా.బి.ఆర్.అంబేద్కర్ సేవ రత్న సమాన్ -2024 అవార్డు ను అందజేయడం చాలా ఆనందంగా ఉంది. ఈ అవార్డు వల్ల మాకు ఇంకా మరింత బాధ్యత పెంచింది. ఇక ముందు ముందు 'ఉదిత స్వచ్ఛంద సేవా సంస్థ ' ద్వారా మరెన్నో కార్యక్రమాలు చేపడతాం తెలిపారు.

# మమ్మల్ని జైలుకు పంపి చంపే ప్లాన్!

- మొదటి పేజి తరువాయి

భయపడం. హైదరాబాద్‌లో మేం చాలాస్ట్రాంగ్?గా ఉన్నం. అందుకే మమ్మల్ని ఓడించేందుకు ప్రయత్నిస్తున్నరు. ఎవరు ఎంత ప్రయత్నించినా గెలిచేది మేమే' అని అక్బరుద్దీన్ ధీమా వ్యక్తంచేశారు. అయితే ఇటీవలే జరిగిన ఓ బహిరంగ సభలో ఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ మాట్లాడుతూ.. కొన్ని దుష్టశక్తులు చంపుతామని బెదిరిస్తున్నాయని.. కానీ తాను అంత ఈజీగా వెళ్లిపోయేవాడిని కాదన్నారు. లోక్ సభ ఎన్నికల వేళ ఒవైసీ బ్రదర్స్ చేసిన ఈ కామెంట్లు సంచలనంగా మారాయి.

# ఛత్తీస్ గఢ్ లో భారీ ఎన్ కౌంటర్... 29 మంది మావోల మృతి

ఛత్తీస్ గఢ్ లో నక్సల్స్ కు భారీ నష్టం వాటిల్లింది. భద్రతా బలగాలతో జరిగిన ఎన్ కౌంటర్ లో 29 మంది మావోయిస్టులు మృతి చెందారు. కాంకేర్ జిల్లాలోని బినాగుండ అటవీప్రాంతం ఇవాళ కాల్పుల మోతతో దద్దరిల్లింది. పెద్ద సంఖ్యలో మావోలు బినాగుండ ప్రాంతంలో ఉన్నారన్న నిఘా వర్గాల సమాచారంతో బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్ (బీఎస్ఎఫ్), డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డ్ (డీఆర్జీ) దళాలు సంయుక్త ఆపరేషన్ చేపట్టాయి. అయితే, భద్రతా బలగాల రాకను పసిగట్టిన మావోలు కాల్పులు ప్రారంభించారు. బీఎస్ఎఫ్, డీఆర్జీ దళాలు కూడా దీటుగా స్పందించి ఎదురుకాల్పులకు దిగాయి. ఇప్పటివరకు అందిన సమాచారం మేరకు 29 మంది నక్సల్స్ హతులయ్యారు. ఓ బీఎస్ఎఫ్ ఇన్ స్పెక్టర్ కు, ఇద్దరు జవాన్లకు గాయాలయ్యాయి. ఇంకా ఆపరేషన్ కొనసాగుతున్నట్టు తెలుస్తోంది. ఇటీవల కాలంలో నక్సల్స్ వైపు ఈ స్థాయిలో ప్రాణనష్టం జరగడం ఇదే ప్రథమం.

# కావలి సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం... ఐదుగురి దుర్మరణం

నెల్లూరు జిల్లా కావలి వద్ద రహదారి నెత్తురోడింది. కావలి రూరల్ మండలం గౌరవరం వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఐదుగురు దుర్మరణం పాలయ్యారు. రహదారిపై ఆగి ఉన్న ఓ లారీని వేగంగా వస్తున్న కారు ఢీకొట్టింది. కారులో ప్రయాణిస్తున్న ఐదుగురు ఘటన స్థలంలోనే మరణించారు. మృతులను కావలి డివిజన్ పరిధిలోని జలదంకి మండలం చామదల గ్రామానికి చెందినవారిగా గుర్తించారు.
కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. మృతదేహాలను పోస్టుమార్టం కోసం కావలి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కాగా, రేపటి శ్రీరామ నవమి ఉత్సవ సామగ్రి కోసం వెళుతుండగా ఈ ప్రమాదం జరిగినట్టు తెలుస్తోంది.

# కృష్ణా జిల్లాలో బుధవారం నాడు చంద్రబాబు, పవన్ కల్యాణ్ ఉమ్మడి ప్రచారం...

టీడీపీ అధినేత చంద్రబాబు, జనసేనాని పవన్ కల్యాణ్ రేపు (ఏప్రిల్ 17) కృష్ణా జిల్లాలో ఉమ్మడి ప్రచారం నిర్వహించనున్నారు. ఈ క్రమంలో వారు ఎన్డీయే కూటమి అభ్యర్థుల తరఫున మచిలీపట్నం, పెడన నియోజకవర్గాల్లో ఎన్నికల ప్రచార సభల్లో పాల్గొననున్నారు. మధ్యాహ్నం 3 గంటలకు పెడనలో ప్రజాగళం సభ జరగనుంది. స్థానిక బస్టాండ్ సెంటర్ లో ఈ సభ నిర్వహించనున్నారు. అనంతరం రాత్రి 7 గంటలకు మచిలీపట్నం కోనేరు సెంటర్ లో వారాహి విజయభేరి సభ జరగనుంది. ఈ మేరకు షెడ్యూల్ విడుదలైంది.

# జగన్ కు తన, మన అనే తేడా లేదు

- మొదటి పేజి తరువాయి

డ్రామాతో దళితులను బాధించాడని తెలిపారు. ఇప్పుడు ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత వస్తుండడంతో గులకరాయి డ్రామాకి తెరలేపాడని విమర్శించారు.
ఈసారి బీసీ బిడ్డలను బలి చేసేందుకు ప్రయత్నిస్తున్నాడని మండిపడ్డారు. "జగన్ నా అన్నాడంటే నాశనం చేస్తాడు... నా ఎస్సీలు అన్నాడు, వంద మందిని బలిచ్చాడు. నా బీసీలు అన్నాడు, వేలమంది బలైపోయారు" అంటూ వ్యాఖ్యానించారు. ప్రజలే జగన్నాటకానికి ముగింపు పలుకుతారని లోకేశ్ స్పష్టం చేశారు.

# కల్యాణ వైభోగమే!

- మొదటి పేజి తరువాయి

ఇదిలా ఉండగా శ్రీరామ నవమిని పురస్కరించుకొని భక్తులకు బుధవారం మూలవరుల దర్శనాన్ని ఉచితంగా కల్పించనున్నట్లు దేవస్థానం ఈవో ఎల్.రమాదేవి ప్రకటించారు. కాగా రాములోరి కల్యాణ వేడుక ప్రత్యక్ష ప్రసారానికి ఎన్నికల కమిషన్ అనుమతించింది ఎన్నికల కోడ్ నేపథ్యంలో కల్యాణ వేడుక ప్రత్యక్ష ప్రసారానికి ఈసీ ఈనెల 4న నిరాకరించింది. తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా దేశవ్యాప్తంగా కూడా భద్రాద్రి రామయ్యకు భక్తులు ఉన్నారని, కల్యాణ వేడుక ప్రత్యక్ష ప్రసారానికి అనుమతివ్వాలంటూ ఈసీకి రాష్ట్ర ప్రభుత్వం విజ్ఞప్తి చేసింది. 2019లో ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నా శ్రీ వెంకటేశ్వర భక్తి చానల్‌లో స్వామివారి కల్యాణాన్ని ప్రత్యక్ష ప్రసారం చేశారని, రేడియోలో వ్యాఖ్యానం ప్రసారమైందని గుర్తుచేసింది. ప్రభుత్వ అభ్యర్థనను పరిగణనలోకి తీసుకొని ఈసీ మంగళవారం సానుకూలంగా స్పందించింది.

**రాష్ట్ర ప్రజలకు సీఎం రేవంత్ శ్రీరామనవమి శుభాకాంక్షలు**

రాష్ట్ర ప్రజలకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపారు. భద్రాద్రి సీతారాముల ఆశీస్సులతో దేశంలోని ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించాలని ఆయన భగవంతుడిని ప్రార్థించారు. భద్రాద్రి శ్రీరాముని క్షేత్ర ప్రాధాన్యాన్ని దేశమంతటికీ చాటేలా ఘనంగా నవమి వేడుకలు నిర్వహించాలని అధికారులను ఈ సందర్భంగా ఆదేశించారు. భక్తులకు అసౌకర్యం కలగకుండా తగిన ఏర్పాట్లు చేయాలని సూచించారు. కాగా రాష్ట్ర మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, కొండా సురేఖ, ?సీతక్క తెలంగాణ ప్రజలకు శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపారు.

# కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో రైతు సమస్యలపై మౌన పోరాటం.

- పాల్గొన్న వలిగొండ మండలం బిజెపి పార్టీ మాజీ కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు మంద నరసింహ .



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఏప్రిల్ 16.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ.

హైదరాబాదులో రైతు సమస్యలపై కేంద్రం మంత్రి కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో. రైతు సమస్యలను వెంటనే తీర్చాలని మౌన పోరాటం జరిపినారు. రైతుల సమస్యలను కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వము పట్టించుకోవడంలేదని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వచ్చిన రైతుల సమస్య అధ్వానంగా తయారైందని వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలని. నాంపల్లిలోని బిజెపి పార్టీ ఆఫీసు దగ్గర కేంద్ర మంత్రి ఆధ్వర్యంలో మౌన పోరాటం చేస్తూ రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని. డిమాండ్ చేసినారు. రాష్ట్రస్థాయిలో బిజెపి పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా నుండి కిసాన్ రాష్ట్ర మోర్చా ప్రధాన కార్యదర్శి జగన్మోహన్ రెడ్డి. జిల్లా నాయకులు బందారపు రాములు గౌడ్. కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు కొత్త రామచంద్ర. కందుల తానేష జిల్లా కిసాన్ మోర్చా కార్యదర్శి . బూత్ అధ్యక్షులు మందరాములు. నరేందర్. బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# గుంతకల్ మండలంలో 49 మంది వాలంటీర్లు రాజీనామా



**ఏప్రిల్ 16 సికె న్యూస్ గుంటకల్ నియోజకవర్గం రిపోర్టర్ (రాజు)** గుంతకల్ మండలంలోని నల్గొండ ,నల్ల దాసరి పల్లి, ఎన్ కొట్టాల ,నక్కన్ దొడ్డి , గ్రామాలకు చెందిన 49 మంది వాలంటరీలు రాజీనామా పత్రాలను అందజేసినట్లు ఎంపీడీవో శ్రీకాంత్ చౌదరి తెలిపారు .మండల వ్యాప్తంగా 39 గ్రామాల్లో 273 మంది వాలెంటరీలు ఉండగా ..మొత్తం 82 మంది రాజీనామా చేశారని ఆయన వెల్లడించారు.

# మాబ్ ఆపరేషన్ డ్రిల్, లాఠీ డ్రిల్ నిర్వహించిన ప్రకాశం పోలీస్.



**సి కె న్యూస్ ఒంగోలు ప్రతినిధి రవికుమార్ గోగుల మూడి:**త్వరలో జరగబోవు ఎన్నికల నేపథ్యంలో పోలీసు సిబ్బంది సమయస్ఫూర్తిగా వ్యవహరిస్తూ శాంతిభద్రతలను పరిరక్షించటమే లక్ష్యంగా మంగళవారం ప్రకాశం జిల్లా ఎస్పీ గరుడ్ సుమిత్ సునీల్ అడిషనల్ ఎస్పీ అశోక్ బాబు ఆధ్వర్యంలో ఆర్మడ్ రిజర్వు పోలీస్ సిబ్బంది జిల్లా పోలీస్ పెరేడ్ గ్రౌండ్ లో "మాబ్ ఆపరేషన్ డ్రిల్, లాఠీ డ్రిల్" నిర్వహించారు.

ఎన్నికల సమయంలో శాంతిభద్రతలకు విఘాతం కల్గించే, విధ్వంసానికి ప్రయత్నించే అల్లరిమూకలను నిలువరించేలా , ఏవైనా సమస్యలు తలెత్తినప్పుడు వాటిని సమర్ధవంతంగా ఎలా ఎదుర్కోవాలి, ఆందోళనల సమయాల్లో జన సమూహాన్ని ఎలా చెదరగొట్టాలి, సమస్యను అదుపులోనికి తీసుకువచ్చి ఎలా సద్దుమణిగేలా చేయాలి, జన సమూహంను నివారించేందుకు ఏ విధమైన సమయస్ఫూర్తి, సంయమనంతో వ్యవహరించాలి తదితర అంశాలపై ఈ డ్రిల్స్ ద్వారా పోలీసు సిబ్బందికి మెలకువలను తెలియజేసారు. స్టోన్ గాడ్, బాడీ ప్రొటెక్టర్, హెల్మెట్, లాఠీ ఏ విధంగా ఉపయోగించాలి, లాఠీఛార్జ్ ఏ సమయంలో చేయాలి, ఏవిధంగా చెయ్యాలి అను విషయాలపై ఈ డ్రిల్స్ లో పోలీస్ సిబ్బందికి వివరించారు. ఎన్నికల విధుల్లో ఎప్పుడూ అప్రమత్తంగా ఉంటూ ఎలాంటి సమస్య, అవాంఛనీయ సంఘటనలు తతెలత్తిన ఎదుర్కొనే విధంగా సంసిద్ధంగా ఉండాలని పోలీస్ అధికారులు సూచించారు.

ఈ కార్యక్రమంలో ఎఆర్ డిఎస్పీ చంద్ర శేఖర్, ఆర్ ఐ లు రమేష్ కృష్ణ, సీతారామి రెడ్డి, ఏ ఆర్ ఎస్సైలు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# గోశాలకు 40 ట్రాక్టర్ ల పశుగ్రాసం .

- మంత్రి తుమ్మల పిలుపు మేరకు.
- ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ ఆధ్వర్యంలో.



**సీకే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునీర్.**వర్షా భావ ప్రభావం వల్ల గడ్డి కూడా బంగారం లా మారిన పరిస్థితులో తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరావు పిలుపు మేరకు సత్తుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఆధ్వర్యంలో సత్తుపల్లి మండలం నుండి సుమారు 40 ట్రాక్టర్ ల గడ్డి ట్రాక్టర్ లను ఖమ్మం గోశాలకు ఎమ్మెల్యే మట్టా రాగమయి జండా ఊపి ట్రాక్టర్ లను పంపించినరు.

ఎమ్మెల్యే మాట్లాడుతూ గోశాలకు మంత్రి తుమ్మల పిలుపు మేరకు గడ్డిని అందించిన రైతు సోదరులకు ప్రత్యేక ధన్యవాదములు తెలుపుతూ సత్తుపల్లి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కృషి వల్ల ఈరోజు 40 ట్రాక్టర్ ల గడ్డిని అందించటం జరిగింది అని ఇంతటి మంచి కార్యక్రమం లో పాలు పంచుకున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదములు తెలుపుతూ రాష్ట్ర మంత్రివర్యులు తుమ్మల కి హృదయపూర్వక ధన్యవాదములు తెలియజేశారు .

ఈ కార్యక్రమం లో సీనియర్ నాయకులు చల్లగుళ్ల నరసింహారావు,పట్టణ ప్రముఖులు చాలాసాని సాంబశివరావు, ఇమ్మనేని ప్రసాద్ రావు,కాంగ్రెస్ సీనియర్ నాయకులు గాదె చెన్నారావు, పట్టణ నాయకులు కమల్ పాషా,వినుకొండ కృష్ణ,కొప్పుల నరేంద్ర రెడ్డి, రామ్మోహన్ రెడ్డి,దొడ్డకుల గోపాల్ రావు,టోపీ శ్రీను మరియు సత్తుపల్లి మండలం, పట్టణ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ఇంటింటి ప్రచారం చేపట్టిన బీజేపీ నాయకులు....





**సి కే న్యూస్ (సంపత్) ఏప్రిల్ 16:**ఆలేరు పట్టణంలోని 186 197 బూతులలో భారతీయ జనత పార్టీ భువనగిరి పార్లమెంటు అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ గెలిపించాలని కోరుతూ ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా 186 197 బూత్ ఓటర్లను కలిసి పువ్వు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.మూడోసారి దేశ ప్రధానమంత్రి గా నరేంద్ర మోడీ రావాలంటే కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరుతూ కేంద్రంలో చేసిన అభివృద్ధి పనులు ప్రజలకు కరపత్రం ద్వారా వివరించుకుంటూ ఇంటికి స్టిక్కర్ వేస్తూ ఇంటింటికి ప్రచారం చేయడం జరిగింది..ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా అధికార ప్రతినిధి తునికి దశరథ,భారతీయ జనతా పార్టీ ఆలేరు పట్టణ ప్రధాన కార్యదర్శి కళ్లెం రాజు,భారతీయ జనతా పార్టీ దళిత మోర్చా అధ్యక్షుడు సుక్కరాజు,186 బూత్ అధ్యక్షుడు పాశికంటి సోమయ్య197 బూతు అధ్యక్షుడు పరమని స్వామి పాల్గొన్నారు..

# అగ్ని ప్రమాద బాధితులకు న్యాయం చేస్తా .

- అగ్ని ప్రమాదంలో పండ్లు ఫలాల దుకాణం దగ్ధం .
- డాక్టర్ మట్టా దంపతులు

**సీ కే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునిర్.**కల్లూరు పట్టణంలో మెయిన్ రోడ్డు లో గల రాజ్యలక్ష్మి సూపర్ మార్కెట్ ఎదురుగా ఉన్నటు వంటి షేక్ నసీర్ పాషా పండ్లు ఫలాల దుకాణం అగ్ని ప్రమాదానికి దగ్ధం అయ్యాయి . అందులో భాగంగా ప్రక్కన ఉన్నటువంటి పంచర్ టైర్ దుకాణం కొలిమి దుకాణం, సోడా దుకాణం లకు ప్రమాదం జరిగింది.

కల్లూరు మెయిన్ రోడ్ లో తెల్లవారు జామున సుమారుగా తెల్లవారు జామున 5 గంటల సమయంలో అగ్ని ప్రమాదం జరిగిందని, అన్నారు. విషయం తెలుసుకున్న రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ హుటా హుటిన సంఘటన స్థలానికి చేరుకొని, క్లుప్తంగా జరిగిన విషయాన్ని, సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ కి చరవాణి ద్వారా విషయాన్ని వారు వివరించడం జరిగింది. జరిగిన నష్టం భారీగానే ఉందని, పండ్ల దుకాణంలో వివిధ రకాల



పండ్లు ఫలాలు ఉన్నాయని, అవీ కూడా చాల విలు వైనవని యజమాని తెలిపారు. ఈ విషయాన్ని గమనించిన దయానంద్ గ బాధితుల కు తగిన న్యాయం తప్పకుండా చేస్తానని బాధితులకు మట్టా హామీ ఇవ్వడం జరిగిందని తెలిపారు. చిరు వ్యాపారులైన యజమానులు షేక్ నషీర్ భాషా ని నెహ్రూ ని ఆకుల ప్రసాద్ ని ప్రమాద వివరాలను క్షుణ్ణంగా అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, పసుమర్తి చంద్ర రావుసీనియర్ నాయకులు యాకూబ్ అలీ, బైర్ల కాంతారావు, పసుపు లేటి శ్రీనివాసరావు మంచాల గురవయ్య, కిష్టం శెట్టి కొండలు,రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.ఇతర నాయకులు పాల్గొనడం జరిగింది

# ఒక్క అవకాశం ఇస్తే అభివృద్ధికి పూచీ నాది: బీజేపీ అభ్యర్థి వినోద్ రావు





**ఖమ్మం / తల్లాడ ఏప్రిల్ 16 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్ :**గత పాలకులు అభివృద్ధిని విస్మరించి వెనుకబాటుకు కారణమయ్యారని, తనకు ఎంపీగా ఒక్క అవకాశం ఇస్తే అభివృద్ధికి పూచీ తనదని ఖమ్మం పార్లమెంట్ భాజపా అభ్యర్థి తాంద్ర వినోద్ రావు హామీ ఇచ్చారు. మంగళవారం సత్తుపల్లి నియోజకవర్గం లోఎన్నికల ప్రచారంలో భాగంగా తల్లాడ మండలం లోని మల్లారం,బాలంపేట, అన్నారుగూడెం, బిల్లుపాడు వెంగన్నపేట గ్రామాలలో అయన పర్యటించి ఓటరు మహాశయులను ఓట్లు అభ్యర్థిస్తూ ప్రసంగిస్తూ ప్రచారం నిర్వహించారు. తల్లాడ మండల అధ్యక్షుడు ఆపతి వెంకట రామారావు ఆధ్వర్యంలో జరిగిన ఈ పర్యటన ప్రచార కార్యక్రమంలో అభ్యర్థి తాంద్ర వినోదరావుతోపాటుగా జిల్లా అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ పార్లమెంటు నియోజకవర్గం కన్వీనర్ నంబూరి రామలింగేశ్వర రావు సత్తుపల్లి నియోజకవర్గ కన్వీనర్ వీరంరాజులు కలసి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు మల్లారం గ్రామంలో ఇంటింటికి ప్రచారం నిర్వహించి ఓటర్లను ఓట్లు అభ్యర్థిస్తూ కేంద్రంలో నరేంద్ర మోడీ దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని ఈఅభివృద్ధి ఇంకా కొనసాగాలంటే మరొక్క మారు నరేంద్ర మోడీని ఎన్నుకోవాలని వారి సైనికుడుగా మీ ముందుకు వచ్చానని మీ ఆశీర్వాదం కావాలని ప్రజలను అభ్యర్థిస్తూ ప్రచారం నిర్వహించారు అనంతరం బాలపేట్ గ్రామానికి చెందిన ఉపాధి హామీ కూలీలను కలిసి కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వ పథకాల గురించి వివరించారు. తదుపరి అన్నారుగూడెం చేరుకున్నప్పుడు ప్రజలు డప్పుచప్పుళ్లతో, కళాకారుల తో కోలాట నృత్యాలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వినోద్ రావు మాట్లాడుతూ– గతంలోఅన్ని పార్టీలకూ అవకాశం ఇచ్చారని ఇచ్చిన హామీలను అమలు చేయడం చేతకాక ప్రజలను మోసం చేశారని ఈసారి అలా మోసపోవద్దని దేశంలో మచ్చలేని అవినీతి చేయని నిష్ణాతుడైన ప్రధానమంత్రి అభ్యర్థి నైన నాకు ఓటు వేయాలని వచ్చే ఎన్నికలలో తనకు అవకాశం కల్పిస్తే జిల్లాకు ప్రత్యేక నిధులు తీసుకొచ్చి మరింత అభివృద్ధిచేస్తానన్నారు. అనంతరం బిల్లుపాడు గ్రామస్థులతో మాట్లాడుతూ– అయిదు వందల సంవత్సరాల అయోధ్య రామ మందిర కలను సాకారం చేసిన మహనీయుడు నరేంద్ర మోడీ అని, మరో సారి బీజేపీకి అవకాశం ఇస్తే వచ్చే అయిదు సంవత్సరాలలో చేసే గణనీయమైన అభివృద్ధి సాధించి భారత్ ను తిరుగులేని శక్తిగా తీర్చు దిద్దుతారని అందుకని మరో మారు మోడీకి మనమంతా బాసటగా నిలిచి ఆయనను గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమం లో జిల్లా ప్రధాన కార్యదర్శి శ్యామ్ రాథోడ్, జిల్లా కార్యదర్శి సుదర్శన్ మిశ్రా, నాయుడు రాఘవరావు జిల్లా అధికార ప్రతినిధి పగిడాల మధు, జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు చావా కిరణ్ తల్లాడ మండల నాయకులు గాడ్ కృష్ణారావు చౌద నాగేశ్వరరావు నరేష్ ఎల్లంకి సుధాకర్ రాయల రమేష్ తొండపు మధుసూదనరావు కటుకురి రవితేజ కొమ్మినేని రామారావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక పూజ కార్యక్రమాల్లో పాల్గొన్న మువ్వా



**సీ కే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునీర్ :** స్థానిక జవహర్ నగర్ అయ్యగారి పేట నందు నూతనంగా విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం అనంతరం శ్రీ రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల స్వామి వారి దేవాలయంలో మువ్వా విజయబాబు సతీసమేతంగా ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు మరియు సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ మెదక్ ఎంపీ అభ్యర్థి నీలం .మదు ను కలిసిన చేగుంట మండల నాయకులు



**చేగుంట ఏప్రిల్ 16 ( సి కే న్యూస్ )**మెదక్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి నీలం మధు ను మర్యాద పూర్వకంగా కలిసి వారిని శాలువతో సత్కరించిన చేగుంట మండల్ నాయకులు.మండల అద్యక్షులు వడ్ల నవీన్ కుమార్ కాశబోయిన భాస్కర్ రాంపూర్ మాజీ సర్పంచ్, %ూ% సెల్ అధ్యక్షులు ఫకీర్ నాయక్ సీనియర్ నాయకులు కాశబోయిన శ్రీనివాస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ మోహన్ నాయక్ యువజన అద్యక్షులు మద్దూరి రాజు

# బిజెపి అభ్యర్థిని గెలిపించాలని ఇంటింటా ప్రచారం





**సి కే న్యూస్ (సంపత్) ఏప్రిల్ 16:**భారతీయ జనతా పార్టీ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ ను కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని యాదాద్రి భువనగిరి జిల్లా నియోజకవర్గ కేంద్రం ఆలేరు పట్టణంలో 3%ష్ర% వార్డు సుభాష్ నగర్ ఆదర్శ్ నగర్ లో 182వ బూత్ అధ్యక్షులు జిల్లా కార్యవర్గ సభ్యులు సముద్రాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో మంగళవారం ఇంటింటికి ప్రచార కార్యక్రమం నిర్వహించడం జరిగింది..దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన పథకాలను ప్రజలకు వివరిస్తూ..నరేంద్ర మోడీని మూడవ సారిగా ప్రధాన మంత్రిగా చూడాలంటే బిజెపి అభ్యర్థిని గెలిపించాలని బూతు ఓటర్లకు విజ్ఞప్తి చేశారు..ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి కామిటీకారి కృష్ణ నాయకులు పంపరి లక్ష్మీనారాయణ చిలువేరి నరసింహారెడ్డి,అయిలి సందీప్, మద్దెల వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు..

# ఎన్నికల నిబంధనలను ఖచ్చితంగా అమలు చేయాలి....





**ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేందుకు కావలసిన అన్ని చర్యలను తీసుకోవాలి...**

**జిల్లా కలెక్టరు హనుమంత్ కే.జెండగే**

**సి కే న్యూస్ (సంపత్) ఏప్రిల్ 16:**ఎన్నికల నిబంధనలను ఖచ్చితంగా అమలు చేయాలని, ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేందుకు కావలసిన అన్ని చర్యలను తీసుకోవాలని జిల్లా కలెక్టరు హనుమంత్ కే.జెండగే సెక్టోరియల్ ఆఫీసర్లకు సూచించారు.మంగళవారం నాడు జిల్లా కలెక్టరు కార్యాలయ సమావేశ మందిరంలో సెక్టోరియల్ అధికారుల అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ..ఎన్నికల నిబంధనలను ఖచ్చితంగా అమలు చేసేందుకు క్షేత్రస్థాయిలో అన్ని చర్యలను తీసుకోవాలని, తమ పరిధిలోని రూట్ మాపులపై అవగాహన ఉండాలని,సెక్టోరియల్ అధికారుల విధి విధానాల హ్యాండ్ బుక్స్ లోని నియమాలను, మార్గదర్శకాల పట్ల క్షుణంగా అవగాహన కలిగి వుండాలని సూచించారు. ప్రతి ఒక్కరూ ఓటింగ్ లో పాల్గొనేలా, ఓటింగ్ శాతం పెరిగేలా స్వీప్ ప్రచార కార్యక్రమాలలో భాగస్వామ్యం కావాలని తెలిపారు.పోలింగ్ విధానంలో రిటర్నింగ్ ఆఫీసర్ కు ప్రిసైడింగ్ ఆఫీసర్ కు మధ్య అనుసంధానకర్తగా సెక్టోరియల్ అధికారి ఉంటారని, వారి ఆధీనంలో 12 పోలింగ్ కేంద్రాల వరకు ఉంటాయని, వాటిని పర్యవేక్షించాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాలకు సంబంధించి వల్నరబుల్ మ్యాపింగ్ చేయాలని, ఎథికల్ ఓటింగ్ చేయించాలని, ఓటర్లను ప్రభావితం చేసే అవకాశాలు ఉన్న చోట తరచూ సందర్శించాలని, క్రిటికల్ పోలింగ్ కేంద్రాలకు సంబంధించి బూత్ లెవల్ అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో ఓటర్లకు అవగాహన కలిగించేలా పని చేయాలని,గత ఎన్నికలలో లాండ్ ఆర్డర్ ప్రాబ్లం ఉన్న పోలింగ్ కేంద్రాల పట్ల నిబంధనల మేరకు చర్యలు తీసుకోవాలని, సివిల్ మేజర్ చేయడం, ఆ పోలింగ్ కేంద్రాలలో వెబ్ క్యాస్టింగ్ చేయడం జరుగుతుందని, మైక్రో అబ్జర్వర్లను నియమించాలని, ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును స్వేచ్ఛాయుత వాతావరణంలో పారదర్శకంగా వినియోగించుకునేలా కార్యాచరణ ఉండాలని తెలిపారు.పోలింగ్ సజావుగా జరుగాలంటే పోలింగ్ కేంద్రాలలో అన్ని వసతులు తప్పనిసరిగా కల్పించాలని, ప్రతి సెక్టోరియల్ అధికారి తమ పరిధిలోని ప్రతి పోలింగ్ కేంద్రాన్ని మూడు సార్లు తప్పనిసరిగా తనిఖీ చేయాలని,ర్యాంప్, మంచినీరు, విద్యుత్ సౌకర్యం, ఫర్నీచర్, టాయ్లెట్స్ తదితర వసతులు ఉండేలా క్షేత్రస్థాయిలో పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసి వసతులు కల్పించాలని, పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ కోసం కోసం సరైన విద్యుత్ సౌకర్యం ఉండేలా చూడాలని తెలిపారు. ఓటరు టర్న్ అవుట్ మీద శ్రద్ధ పెట్టాలని, ఓటరు ఇన్ఫర్మేషన్ స్లిప్స్ వంద శాతం పంపిణి అయ్యేలా చూడడం, పోలింగ్ రోజున చేయవలసిన పనులు, ఓటు వేసేందుకు వచ్చేటప్పుడు తేవలసిన 12 రకాల గుర్తింపు కార్డులపై ప్రచారం, పోలింగ్ స్టేషన్ లోపల, బయట చేపట్టవలసిన నిబంధనలు,ఎన్నికల ముందు రోజు ఎన్నికల సామాగ్రి పంపిణీ,సిబ్బంది తరలింపు, ఎన్నికల రోజున తమకు కేటాయించిన రూట్ల పరిధిలో శాంతిభద్రతలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా తహసిల్దార్లు, పోలీస్ అధికారులతో సమన్వయం చేసుకుంటూ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా కృషి చేయాలని, ఈవీఎంలలో సమస్య తలెత్తితే రిజర్వు ఈవీఎంలు అందుబాటులో ఉంచాలని తెలిపారు.ముఖ్యంగా పోలింగ్ రోజు జరిగే పోలింగ్ విధానంపై పూర్తి పట్టు ఉండాలని అన్నారు. బ్యాలెట్ పేపర్ అకౌంట్ కోసం ఫామ్ 17-సి పోలింగ్ ఏజెంట్లకు ఇవ్వాలని,ఇవిఎం యంత్రాలపై అవగాహన,సీలింగ్ చేసే విధానంపై అవగాహన పొందాలని, డిస్ట్రిబ్యూషన్ సెంటర్లలో ఇచ్చే ఫారములు, కవర్స్, మెటీరియల్స్, మాక్ పోల్ సర్టిఫికెట్ ఇచ్చే విధానంపై, ఇవిఎం యంత్రాలలో క్లోజ్, రిజల్టు, క్లియర్ వ్యవస్థలపై,వీవీప్యాట్ లో 7 సెకన్లలో వచ్చే స్లిప్స్ పై, పోల్ జరిగే సందర్భంలో కంట్రోల్ యూనిట్,వీవీప్యాట్, బ్యాలెట్ యూనిట్లలో ట్రబుల్ షూట్స్ పై అవగాహన పొందాలని,పోలింగుకు 90 నిమిషాల ముందు మాక్ పోల్ నిర్వహించాలని, నిర్ణీత సమయానికి పోలింగ్ ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకోవాలని, ఓటింగు గోప్యత కాపాడాలని తెలిపారు.పోలింగ్ సందర్భంలో వచ్చే టెండర్ ఓటు,ఛాలెంజ్ ఓటు, టెస్ట్ ఓట్లపై అవగాహన పెంచుకోవాలని, పోలింగ్ పూర్తయిన తర్వాత కంట్రోల్ యూనిట్ లో క్లోజ్ బటన్ పోలింగ్ ఏజెంట్ల ముందు చేసి డిక్లరేషన్ ఇవ్వాల్సి ఉంటుందని తెలిపారు.ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యేంత వరకు వంద శాతం ఎన్నికల కమీషన్ నిబంధనలను పాటించాలని,మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ నిబంధనలను ఉల్లంఘించకుండా తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. నామినేషన్ల ప్రక్రియ ముగిసిన అనంతరం తిరిగి సెక్టార్ ఆఫీసర్లకు రెండవ విడత శిక్షణా కార్యక్రమం ఉంటుందని ఈ సందర్భంగా తెలిపారు.జిల్లా స్థాయి మాస్టర్ ట్రైనర్స్ కే.నర్సిరెడ్డి, హరినాథ రెడ్డి శిక్షణా కార్యక్రమం నిర్వహించారు.



# అంబేద్కర్ జయంతిని విజయవంతం చేసిన ప్రతిఒక్కరికి ధన్యవాదాలు


- హమాలీ కార్మికుల ముఠామేస్త్రి గొడ్ల కిసింది..





**ఖమ్మం /తల్లాడ ఏప్రిల్ 16 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్ :**తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామంలో ఇటీవల జరిగిన అంబేద్కర్ 133వ జయంతిని విజయవంతం చేసిన ప్రతిఒక్క కార్మికుడికి, గ్రామ ప్రజలకు ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు హమాలీ కార్మికుల అన్నారుగూడెం ముఠామేస్త్రి గొడ్ల కిసింది అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ జయంతి వేడుకలకు తమ కార్మికులు ఆర్థిక సాయంతో పాటు నిత్యం అందుబాటులో ఉండి సహాయ సహకారాలు అందించారని తెలిపారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్క హమాలి కార్మికుడికి ఆయన పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా వీటన్నిటికీ ఆర్థికంగా సహకరించిన హమాలి కార్మికులతో పాటు ముఠామేస్త్రి కి గ్రామస్తులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హమాలి కార్మికులు.. జి.బాబు, ఇ. బాబు సూరి, రంగ,నరసింహారావు, జన్ని , యాకోబు,లక్ష్మయ్య, రాములు, కృష్ణ, ప్రసాద్,నరేష్ ఇ.నాగేశ్వరరావు అబ్బాసు, మనోజ్,సంజీవరావు చిన్న నరసింహారావు తిరుపతిరావు కె.వెంకటి, జి.రవి, జనార్ధన్ ఇసనపల్లి వెంకటి, ఇసనపల్లి లోకయ్య, ఇసనపల్లి బాబు రాకేష్,పాపారావు సునీల్ తదితరులు పాల్గొన్నారు

# వైసీపీ లోకి జనసేనా నాయుకులు



**16ఏప్రిల్ న్యూస్ ఒంగోలు జిల్లా ప్రతినిధి (పెంచలయ్య)**జనసేన పార్టీలోని నాయకులు పార్టీ వీడి వైసీపీ కండువా కప్పుకొన్నారు ముండ్లమూరు మండలం ఈదర గ్రామములో జనసేన పార్టీ కి చెందిన తోట వెంకయ్య,పాడే వెంకట్రావు,నాగుమల్లి లక్ష్మి నారాయణ, కుటాల యలమంద,తోట శ్రీను,పొన్నపల్లి శ్రీను,నాగమల్లి పెద్ద గురవయ్య లకు చెందిన 10 కుటుంబాలను దర్శి నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు

# ఎస్ఎఫ్ఐ భువనగిరి జిల్లా నూతన అధ్యక్షుడు చింతల శివ,కార్యదర్శి లావుడియ రాజు ఎన్నిక....



**సి కే న్యూస్ (సంపత్) ఏప్రిల్ 16:**ఎస్ఎఫ్ఐ యాదాద్రి భువనగిరి జిల్లా నూతన అధ్యక్షుడు చింతల శివ,కార్యదర్శి లావుడియ రాజు ఎన్నికైనారు..ఈ నెల 13వ తేదీన శనివారం రోజున జరిగిన ఎస్ఎఫ్ఐ యాదాద్రి భువనగిరి జిల్లా 4వ మహాసభలో ఎన్నికైనారు.నూతన కమిటీ 21 మందితో ఎన్నుకోవడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...జిల్లా వ్యాప్తంగా ఉన్న విద్యారంగ సమస్య పరిష్కారం కోసం పోరాటాలకు సిద్ధం కావడం ఈ మహాసభలు ఎంతో ఉపయోగపడ్డాయి, పెండింగ్ లో ఉన్న 7800 కోట్లు స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్లను వెంటనే విడుదల చేయాలని,అన్ని మండలాలకు రెగ్యులర్ ఎంఈఓ ను నియమించాలి,భువనగిరి,చౌటుప్పల్ లో ప్రభుత్వ డిగ్రీ,పీజీ కళాశాల ఏర్పాటు చేయాలని,పెంచిన మెస్ కాస్మోటిక్ చార్జీలను వెంటనే అమలు చేయాలని,జిల్లా వ్యాప్తంగా ఉన్న గురుకులాలకు సొంత భవనాలు నిర్మించాలి.అదేవిధంగా ప్రభుత్వ ఆదర్శ పాఠశాలలో బాలికలకు తగినంత వాష్ రూమ్ లను నిర్మించి ఖాళీగా ఉన్న ఉపాధ్యాయుల పోస్టులను వెంటనే భర్తీ చేయాలని,జిల్లా లోని గ్రామాలకు సమయానికి అనుగుణంగా బస్సులు రావాలని అన్ని గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.. అనంతరం నూతన జిల్లా సహాయ కార్యదర్శి పల్లె శివకుమార్ వేముల నాగరాజు, ఈర్ల రాహుల్ ఉపాధ్యక్షులు కుకుట్ల శివాని, కాసుల నరేష్, సాయినాథ్ ,కమిటీ సభ్యులు బర్రె రాజు,ఉదయ్,శ్రీనివాస్,జగన్ భవ్య, ఉదయ్ ప్రశాంత్,తదితరులు ఎన్నికయ్యారు.ఎన్నికకు సహకరించిన ఎస్ఎఫ్ఐ రాష్ట్ర,జిల్లా కమిటీకి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలుపుతున్నాము...

# శ్రీరామనవమి శుభాకాంక్షలు

## శ్రీరాముడు. ఆదర్శనీయుడు



**చేగుంట ఏప్రిల్ 16 ( సి కె న్యూస్ )**హక్కుల కంటే బాధ్యత గొప్పదన్నది రామతత్వం! కష్టంలో కలిసి నడవాలన్నది సీతాతత్వం..."

- శ్రీ రామనవమి శుభాకాంక్షలు..
- మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు బుడ్డ భాగ్యరాజ్.
- బుడ్డ స్వర్ణలతభాగ్యరాజు తాజామాజీ సర్పంచ్

శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకుని, మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు బుడ్డ భాగ్యరాజ్ గారు ప్రజలందరికి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ... శ్రీరామ నవమి పర్వదినాన్ని భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు... " హక్కుల కంటే బాధ్యత గొప్పదన్నది రామతత్వం! కష్టంలో కలిసి నడవాలన్నది సీతాతత్వం.. " శ్రీరాముడు కష్టాల్లో మనో నిబ్బరం కోల్పోకుండా ముందుకు సాగి విజయం సాధించారు అని.. శ్రీరామున్ని ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరు ముందుకు నడవాలన్నారు.. మానవ అవతారమూర్తులైన సీతారాములు ధర్మసంస్థాపనకు నిలువుటద్దంగా నిలిచారని స్పష్టం చేశారు. శ్రీరాముని అనుగ్రహముతో అన్నిరంగాల్లో పురోభివృద్ధిని సాదించాలని...ఈ యేడు వర్షాలు సమృద్ధిగా కురిసి రైతులు ఆనందం తో పాడి పంటలతో వర్ధిల్లాలని భగవంతున్నీ ప్రార్ధిస్తున్నానని అన్నారు.. శ్రీ సీతా రామచంద్ర స్వామి కళ్యాణోత్సవాన్ని వేడుకగా జరుపుకోవాలని.. ప్రజలందరు ఆనందోత్సాహాల మధ్య సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నారు.

# భద్రాచల సీతా రాముల పెళ్లికి సుగంధ హారాలు.

శ్రీరామ నవమి సందర్భంగా స్వామివారికి సమర్పించిన జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ డైరెక్టర్ నాసిరెడ్డి సాంబశివ రెడ్డి



**"ములుగు జిల్లా సి కె న్యూస్ ప్రతినిధి భార్గవ్ "**భద్రాచలం సీతారాముల కళ్యాణం శ్రీరామనవమి సందర్భంగా అరుదైన సుగంధ హారాలతో ఆలయ అర్చకులు స్వామి వారి కళ్యాణం జరపనున్నారు బుధవారం శ్రీరామనవమి సందర్భంగా భద్రాచలంలో జరగనున్న సీతారాముల కళ్యాణ కార్యక్రమం సందర్భంగా జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ కమిటీ డైరెక్టర్ నాసిరెడ్డి సాంబశివ రెడ్డి కేరళ రాష్ట్రం నుండి స్వామి వారి కోసం యాలకులతో సుగంధ హస్త కళాకారుల చేత ప్రత్యేకంగా రూపొందించిన సుగంధ హారాలను మంగళవారం భద్రాచలం సీతారామచంద్రస్వామి దేవస్థానం అధికారులు మరియు అర్చకులకు సమర్పించారు అనంతరం కుటుంబ సమేతంగా స్వామివారి సన్నిధిలో పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా సాంబశివరెడ్డి మాట్లాడుతూ భద్రాచలం లో బుధవారం జరగనున్న శ్రీరామనవమి ఉత్సవాలకు జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ కమిటీ మెంబర్ గా స్వామివారికి సుగంధ ద్రవ్యాలతో రూపొందించిన యాలకుల హారాలను బహూకరించడం తనకు ఎంతో సంతోషంగా ఉందని దేవుడి ఆశీస్సులు చల్లని దీవెనలు ప్రజలపై ఉండాలని ముఖ్యంగా వ్యవసాయం బాగుండాలని ప్రార్థించినట్టు తెలిపారు శ్రీరామనవమి రోజు సుగంధ హారాలను స్వామి వారికి కళ్యాణ మండపంలో సమర్పించాలని అనుకున్నామని కానీ సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కమిషన్ కోడ్ అమల్లో ఉన్నందున సుగంధ హారాలను దేవస్థానం అధికారులకు ఒకరోజు ముందుగానే మంగళవారం అందజేసినట్లు ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో ఆలయ ఎఈవో రామకృష్ణ జూనియర్ అసిస్టెంట్లు శ్రీనివాసరాజు వాసు ఆలయ అర్చకులు అమరవాది మురళి కృష్ణమాచార్యులు ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి కోసం శ్రమించే వ్యక్తి పోరిక బలరాం నాయక్.

**రాబోవు పార్లమెంటు ఎన్నికల్లో ఇండియా కూటమి అత్యధిక సీట్లు సాధించుకొని కేంద్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేయబోతుంది..**

**ప్రజాపాలన కాంగ్రెస్ తోనే సాధ్యమని నమ్మిన తెలంగాణ ప్రజల నమ్మకాన్ని నిలబెట్టిన కాంగ్రెస్ పార్టీ...**

**మాజీ గ్రంథాలయ చైర్మన్ భోగాల శ్రీనివాస్ రెడ్డి.**

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 16,**మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ విజయం కోసం మాజీ గ్రంథాలయ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బోగల శ్రీనివాస్ రెడ్డి నేతృత్వంలో భద్రాచలం నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ సంక్షేమ పాలన కోసం కాంగ్రెస్ పార్టీని నమ్మి రాష్ట్ర ప్రజలు అధికారంలోకి తీసుకువచ్చారని, ప్రజల నమ్మకాన్ని నిజం చేస్తూ ఎన్నికల హామీగా ఇచ్చిన 6 గ్యారంటీ లను వంద రోజుల్లో అమలు పరచి ప్రజా పాలన కొనసాగిస్తుంది కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కూడా ప్రజలు ఇండియా కూటమి విజయం సాధించి, దేశ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ద్వారా సమన్యాయ పాలన కోరుకుంటున్నారని, మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి బలరాం నాయక్ అభివృద్ధి కోసం శ్రమించే వ్యక్తి కాబట్టి ప్రజలు ఆయన్ని అత్యధిక మెజార్టీతో గెలిపించి పార్లమెంటుకు పంపించడం ఖాయమని ఆయన మాట్లాడారు. ఈ ఎన్నికల ప్రచారంలో...

ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు రాస మల్ల రాము కాంగ్రెస్ నాయకులు అన్నెం రామిరెడ్డి, షబ్బీర్ భాష,మహిళా కాంగ్రెస్ పట్టణ అధ్యక్షురాలు వసంతాల రాజేశ్వరి, తుమ్మల రాణి, కట్ట కళ్యాణి, మహిళా కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## పొలిటికల్ సీనియర్ నేత నల్లపరెడ్డి జగన్మోహన్ రెడ్డి ని టిడిపి లోకి ఆహ్వానిస్తున్న టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పాశం సునీల్ కుమార్ కోటలోని నల్లపరెడ్డి జగన్మోహన్ రెడ్డి స్వగృహం కు విచ్చేసిన పాశం సునీల్ కుమార్



**తిరుపతి జిల్లా గూడూరు సి కె న్యూస్ ప్రతినిధి (16-04-2024)**పాశం సునీల్ కుమార్ కు ఘన స్వాగతం పలికిన జగన్మోహన్ రెడ్డి, నల్లపరెడ్డి అభిమానులు
జగన్మోహన్ రెడ్డి ని టిడిపి లోకి మన స్ఫూర్తిగా ఆహ్వానిస్తున్నాం
30ఏళ్ల నుండి పాశం సునీల్ కుమార్ మా కుటుంబ సన్నిహితులు :జగన్మోహన్ రెడ్డి
జగన్మోహన్ రెడ్డి టిడిపి లోకి రావడంతో పార్టీ పెద్దన్న గా ఉంటారు
త్వరలోనే పాశం సునీల్ కుమార్ ఆధ్వర్యంలో టిడిపి లో చేరుతున్నాం :జగన్మోహన్ రెడ్డి
గూడూరు నియోజకవర్గం లో టిడిపి ని బలోపేతం చేస్తాం
పాశం సునీల్ కుమార్ గెలుపే లక్ష్యం గా పని చేస్తాం గూడూరు నియోజకవర్గం లోని 5మండలాల నుండి భారీ ఎత్తున టిడిపి లో చేరి పార్టీ గెలుపుకు కృషి :జగన్మోహన్ రెడ్డి
పాశం రాకతో నల్లపరెడ్డి ఇంట రాజకీయ కొలహలం

సీనియర్ రాజకీయవేత్త, మాజీ సెంట్రల్ బ్యాంకు ఉపాధ్యక్షులు, శ్రీ కోటమ్మ తల్లి దేవస్థానం ఆలయ ధర్మకర్త నల్లప రెడ్డి జగన్మోహన్ రెడ్డిని మన స్ఫూర్తి గా తెలుగుదేశం పార్టీలోకి ఆహ్వానిస్తున్నట్లు మాజీ శాసన సభ్యులు, గూడూరు నియోజకవర్గం అభ్యర్థి పాశం సునీల్ కుమార్ తెలిపారు. మంగళవారం కోటలోని నల్లపరెడ్డి జగన్మోహన్ రెడ్డి స్వగృహంకు పాశం సునీల్ కుమార్ చేరుకున్నారు.సునీల్ కుమార్ రాకను పురస్కరించుకొని టిడిపి నాయుకులు, కార్యకర్తలు, నల్లపరెడ్డి అభిమానులు తో కలిసి జగన్మోహన్ రెడ్డి ఘన స్వాగతం పలికారు. అనంతరం సునీల్ కుమార్ కు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పాశం సునీల్ కుమార్ మాట్లాడుతూ పెద్దలు, సీనియర్ పొలిటికల్ నాయుకులు నల్లపరెడ్డి జగన్మోహన్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలవడం చాలా సంతోషం గా ఉంది అన్నారు. మాకు ఎంతో సన్నిహితులైన జగన్మోహన్ రెడ్డి ని తెలుగుదేశం పార్టీలోకి ఆహ్వానిస్తున్నాం. ఆయన పెద్ద మనస్సు చేసుకొని టిడిపి లోకి వస్తారు అనీ ఆశీస్సుస్తున్నాం అనీ చెప్పారు. నల్లపరెడ్డి కుటుంబం లో ఎంతో గౌరవ స్థానం లో జగన్మోహన్ రెడ్డి లాంటి వారు టిడిపి లోకి రావడం చాలా ఆనందంగా ఉంది అనీ తెలిపారు. గతం మరిచి కోట మండలం లోని టిడిపి నాయుకులు జగన్మోహన్ రెడ్డిని కలవడం జరుగుతుంది అన్నారు. అందరూ సమీక్షా జరిపి త్వరలో ఆత్మీయ సమావేశం నిర్వహిస్తామని తెలిపారు. అందరూ సమిష్టిగా ఉండి తెలుగుదేశం పార్టీ విజయం కొరకు కృషి చేస్తామని తెలిపారు.

అనంతరం జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ కు మా కుటుంబం తో ఎంతో సన్నిహిత సంబంధాలు ఉన్నాయి అన్నారు. సునీల్ కుమార్ మున్సిపల్ చైర్మన్ అయినప్పటి నుండి తనకు ఎంతో సన్నిహితం ఉంది అన్నారు. సునీల్ కుమార్ ఎమ్మెల్యే గా గూడూరు నియోజకవర్గం అభివృద్ధి కొరకు కృషి చేశారు అనీ తెలిపారు.

పాశం సునీల్ కుమార్ తన ఇంటికి మర్యాద పూర్వకంగా వచ్చి తనను టిడిపి లోకి ఆహ్వానించడం చాలా సంతోషం గా ఉంది అన్నారు. సునీల్ కుమార్ ఆహ్వానం మేరకు త్వరలోనే మంచి రోజు నాడు టిడిపి లో చేరుతాను అనీ వెల్లడించారు.నియోజకవర్గం లోని నల్లపరెడ్డి అభిమానులు అందరికి ఆహ్వానం పలికి భారీ ఎత్తున టిడిపి లో చేరి సునీల్ కుమార్ విజయం కొరకు కృషి చేస్తాను అనీ తెలిపారు.ఈ సందర్భంగా పలువురు నాయుకులు సునీల్ కుమార్ కు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో టిడిపి మాజీ మండల అధ్యక్షులు పాదర్తి కోటేశ్వరరెడ్డి, చిల్లకూరు దశరథ రామిరెడ్డి, వాకా విజయ్ భాస్కర్ రెడ్డి, మారంరెడ్డి శ్రీధర్ రెడ్డి, పొక్కలి సుధాకర్,పల్లె మల్లు వెంకట కృష్ణా రెడ్డి, శ్రీరామ్ సుధాకర్, కోటి, పోపూరు మస్తానయ్య, బత్తల బాబు, రమేష్, లక్కు రఘు నాథ్ రెడ్డి, సుబ్బారావు, మురళి, నాగేశ్వరావు, జోక్క వెంకట రమణయ్య, యాకసిరి చిన్నయ్య, తలారి వెంకటేశ్వర్లు, బుసి సుబ్రహ్మణ్యం, రాయపు సుబ్రహ్మణ్యం, శ్రీరాం రవి, తిమ్మానాయుడు పాళెం మాజీ సర్పంచ్ నాగభూషణం తదితరులు ఉన్నారు.ద

## బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ లో పలువురి చేరిక



**సి కే న్యూస్ (సంపత్) ఏప్రిల్ 16 :**
రాజపేట మండలం లోని పలువురు టిఆర్ఎస్ నాయకులు, ప్రతినిధులు మంగళవారం ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.రాజపేట మండలం బేగంపేట మాజీ జెడ్పిటిసి, సింగల్ విండో డైరెక్టర్ జెల్ల బిక్షపతి గౌడ్, మాజీ సింగల్ డైరెక్టర్ జిట్ట మల్లారెడ్డి, ప్రస్తుత పాల సంఘం చైర్మన్ సత్తయ్య అనుచరులు, కుర్రారం గ్రామ మాజీ సర్పంచ్ పాండవుల లక్ష్మణ్ గౌడ్, నరసింహారెడ్డి తాజా మాజీ ఉపసర్పంచ్ గౌడ సంఘం మండల ఉపాధ్యక్షుడు గోపాల్ గౌడ్ దూది వెంకటాపురం మరియు చల్లూరు కు చెందిన ప్రధాన కార్యదర్శి బత్తిని సత్యనారాయణ గౌడ్ తన హరిచవర్గంతో కాంగ్రెస్ పార్టీలో చేరగా కండువా కప్పి ఆహ్వానించిన బీర్లా ఐలయ్య కృతజ్ఞతలు చెప్పారు.రాజపేట మండల శాఖ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్ ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది.

## జవహర్ బాల్ మంచ్ జిల్లా కో ఆర్డినేటర్ గా కొడారి వెంకటేష్.

**సి కే న్యూస్ (సంపత్) ఏప్రిల్ 16:** జవహర్ బాల్ మంచ్ యాదాద్రి భువనగిరి జిల్లా కో-ఆర్డినేటర్ గా భువనగిరి పట్టణానికి చెందిన కొడారి వెంకటేష్ ను నియమించినట్లు జవహర్ బాల్ మంచ్ (జే బి ఎం) రాష్ట్ర కో-ఆర్డినేటర్ చెరుకు కిరణ్ కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా చెరుకు కిరణ్ కుమార్ మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న బాలల హక్కులను కాపాడుటకు, భారత స్వాతంత్ర్య సంగ్రామంలో పాల్గొన్న జాతీయ నాయకుల జీవిత చరిత్రను సమగ్రంగా నేటి బాలలకు అందించటానికి కృషి చేయాలని ఆయన కోరారు.ఈ సందర్భంగా జిల్లా జవహర్ బాల్ మంచ్ కో- ఆర్డినేటర్ కొడారి వెంకటేష్ మాట్లాడుతూ..తనను జిల్లా కో- ఆర్డినేటర్ గా నియమించిన జవహర్ బాల్ మంచ్ జాతీయ కన్వీనర్ అశోక్ మరిదాస్, రాష్ట్ర కో- ఆర్డినేటర్ చెరుకు కిరణ్ కుమార్,రాష్ట్ర చైర్మన్ మామిడి రుషికేశ్ రెడ్డి,యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులకు కొడారి వెంకటేష్ కృతజ్ఞతలు తెలిపారు.




# శ్రీరామ మంత్రం - సకల కార్యాల విజయ సిద్ధి తంత్రం



- నేడు శ్రీ రామనవమి సందర్భంగా ప్రత్యేక కథనం...
- హిందువులకు ముఖ్యమైన పండగ.. శ్రీరామనవమి

శ్రీరాముడు వసంత ఋతువులో చైత్ర శుద్ధ నవమి, గురువారము నాడు పునర్వసు నక్షత్రపు కర్కాటక లగ్నంలో సరిగ్గా అభిజిత్ మూహర్తంలో అంటే మధ్యాహ్నం 12 గంటల వేళలో త్రేతా యుగంలో దశరథ మహారాజు కౌసల్య దంపతులకు శ్రీరామచంద్రుడు జన్మించాడు. ఆ మహనీయుని జన్మదినాన్ని పురస్కరించుకుని ఏటా ప్రజలంతా శ్రీరామనవమి పండుగ జరుపుకుంటారు. భక్తులంతా ఇళ్లలో సైతం సీతారాముల విగ్రహాలకు భక్తి శ్రద్ధలతో కళ్యాణం చేస్తారు.
శ్రీరామచంద్రుడు శ్రీమహావిష్ణువు యొక్క ఏడవ అవతారంగా భక్తులు విశ్వసిస్తారు. ఈ భూమిపై చెడుని సంహరించేందుకు ఆయన రామావతారంలో జన్మించాడని భావిస్తారు.శ్రీ రామనవమినాడు భక్తులు ఉపవాస దీక్షను పాటిస్తారు. దేశవ్యాప్తంగా ఈ వేడుకలు జరుగుతాయి. తెలుగు రాష్ట్రాల్లో ముఖ్యంగా తెలంగాణలోని భద్రాచలంలో శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవాన్ని ఏటా వైభవంగా నిర్వహిస్తారు. ఈ వేడుకను చూడటానికి పెద్ద ఎత్తున భక్తులు తరలివస్తారు
శ్రీరాముడు సీతాసమేతంగా అయోధ్యలో పట్టాభిషిక్తుడైనాడు. ఈ శుభ సంఘటన కూడా చైత్ర శుద్ధ నవమి నాడు జరిగినదని ప్రజల విశ్వాసం శ్రీ సీతారాముల కళ్యాణం కూడా ఈరోజునే జరిగింది. ఈ చైత్ర శుద్ధ నవమి నాడు తెలంగాణలో గల భద్రాచలంలో సీతారామ కళ్యాణ ఉత్సవాన్ని వైభవోపేతంగా జరుపుతారు.
శ్రీరామ నవమి చరిత్ర మననం చేసుకుంటే రామాయణంలో అయోధ్యకు రాజైన దశరథులు ముగ్గురు భార్యలు కౌసల్య సుమిత్ర కైకేయి. ఆయనకు ఉన్న బాధ అంతా సంతానం గురించే. సంతానం లేకపోతే రాజ్యానికి వారసులు ఉండరని. అప్పుడు వశిష్ఠ మహాముని రాజుని పుత్ర కామేష్టి యాగం చేయమని సలహా ఇచ్చారు. రుష్యశృంగ మహామునికి యజ్ఞాన్ని నిర్వహించే బాధ్యతను అప్ప చెప్పమన్నారు. వెంటనే దశరథుడు అయన ఆశ్రమానికి వెళ్ళి ఆయనను తన వెంట అయోధ్యకు తీసుకుని వచ్చాడు. ఆ యజ్ఞానికి తృప్తి చెందిన అగ్ని దేవుడు పాయసంతో నిండిన ఒక పాత్రను దశరథుడికిచ్చి భార్యలకు ఇవ్వమన్నాడు. దశరదుడు. అందులో సగ భాగం మొదటి భార్య కౌసల్యకూ రెండో సగ భాగం చిన్న భార్య యైన కైకేయికి ఇచ్చారు. వారిద్దరూ వారి వాటాల్లో సగం మిగిల్చి రెండో భార్యయైన సుమిత్రకు ఇచ్చారు. కొద్దికాలానికే వారు ముగ్గురూ గర్భం దాల్చారు. చైత్ర మాసం తొమ్మిదవ రోజైన నవమినాడు మధ్యాహ్నం కౌసల్య రామునికి జన్మనిచ్చింది. అలాగే కైకేయి భరతుడికి సుమిత్ర లక్షణ శతృఘ్నులకు జన్మనిచ్చారు. శ్రీరాముడు ధర్మ సంస్థాపనార్ధల అవతరించిన శ్రీ మహా విష్ణువు యొక్క పరవ అవతారం. రావణుని అంతమొందించడానికి అవతరించినవాడు.
శ్రీరామనవమి ఉత్సవం ఈ పండగ సందర్భంగా హిందువులు సాధారణంగా తను ఇళ్ల లో చిన్న సీతారామ విగ్రహాలకు కల్యాకోత్సవం నిర్వహిస్తుంటారు.చివరగా విగ్రహాలను వీధుల్లో ఊరేగిస్తాం చైత్ర నవరాత్రి లేదా వసంతోత్సవంలో తొమ్మిది రోజు పాటు సాగే ఈ ఉత్సవాలను ముగిస్తారు.
ఇటీవల జరిపిన జ్యోతిష శాస్త్ర పరిశోధనల ఆధారంగా శ్రీరాముడు క్రీ.పూ 5114, జనవరి 10 న జన్మించి ఉండవచ్చునని భావిస్తున్నారు.
ఉత్సవంలో విశేషాలు ఆలయ పండితులచే నిర్వహించబడే సీతారాముల కల్యాణం ఈ ఉత్సవానికి భక్తులు – సంఖ్యలో తరలి వస్తారు. అల్లం మరియు మిరియాలు కలిపి తయారు చేసే పానకం చాలా మందికి ప్రీతిపాత్రమైనది. ఉత్సవ మూర్తుల ఊరేగింపు రంగు నీళ్ళు చల్లుకుంటూ ఉల్లాసం సాగే వసంతోత్సవం. ఈ సందర్భంగా హిందువులు ఉపవాస దీక్షను పాటిస్తారు. లేదా పరిమితమై ఆహారం స్వీకరిస్తారు. దేవాలయాలను అందంగా విద్యుద్దీపపు కాంతులతో అలంకరిస్తారు. రామాయణాన్ని పారాయణం చేస్తారు. శ్రీరామునితో పాటు సీతాదేవిని లక్ష్మణుని ఆంజనేయుని కూడా ఆరాధించడం జరుగుతుంది. భద్రాచలంలో రామదాసుచే కట్టబడిన రామాలయంలో ప్రతి సంవత్సరం ఈ ఉత్సవం వైభవంగా చేస్తారు. ప్రభుత్వం తరపున రాష్ట్ర ముఖ్యమంత్రి సీతారామ కళ్యాణ సందర్భంగా తలంబ్రాలకు వాడే ముత్యాలను తీసుకుని వస్తారు. ఇస్కాన్ దేవాలయం వారు ఈ వేడుకలను నానాటికి ఎక్కువవుతున్న భక్తుల సంఖ్యను దృష్టి ఉంచుకుని ఇంకా ఘనంగా నిర్వహిస్తోంది. కొన్ని చోట్ల స్వామి నారాయణ్ జయంతిని కూడా దీనిలో కలిపి జరుపుకుంటారు. రామరాజ్యం దేశంలోని ప్రజలంగా సిరిసంపదలతో సుఖ సంతోషాలతో ఉంటే అది రామరాజ్యము హిందువుల విశ్వాసం. మహాత్మా గాంధీ కూడా స్వాతంత్ర్యానంతరం భారతదేశం రామరాజ్యం విలసిల్లాలని భావించాడు. సాధారణంగా ఈ పండుగ మార్చి లేదా ఏప్రిల్ నెలల్లో వస్తుంది. ఉదయాన్నే సూర్యభగవానునికి ప్రార్థన చేయడంలో ఉత్సవం ఆరంభమౌతుంది. శ్రీరాము: జన్మించినట్లుగా చెప్పబడుతున్న సమయం మధ్యాహ్నం కావున ఈ సమయంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తారు. ప్రత్యేకించి ఉత్తర భారతదేశంలో భక్తులను విశేషంగా ఆకర్షించేది ఉరేగింపు, ఉత్సవం. ఈ ఉత్సవంలో ప్రధాన ఆకర్షణ అందంగా అలంకరించిన రథం, అందులో సీతా రామ లక్ష్మణ హనుమంతుల వేషాలు ధరించిన నలుగురు వ్యక్తులు. ఈ రథంతో పాటు పురాతన వేషధారణతో రాముని సైనికుల్లా కొదమంది అనుసరిస్తారు. ఊరేగింపులో పాల్గొనేవా చేసే రామరాజ్యాన్ని గురించిన పోగర్తలు నినాదాలలో యాత్ర సాగిపోతుంది .శ్రీరామనవమి వేసవి కాలం ప్రారంభంలో వస్తుంది. వేసవిలో సూర్యుడు ఉత్తరార్ధ గోళానికి చేరువగా వస్తాడు. సూర్యుడు, రాముడు జన్మించిన సూర్యవంశానికి ఆరాధ్యుడిగా చెబుతారు. ఈ వంశానికి చెందిన ప్రముఖ రాజులు దిలీవూడు రఘు మొదలైనవారు. వీరిలో రఘు కచ్చితంగా మాట మీద నిలబడే వాడిగా ప్రసిద్ధి గాంచాడు. శ్రీరాముడు కూడా ఆయన అడుగు జాడల్లోనే నడిచి తండ్రి తన పినతల్లి కైకకు ఇచ్చిన మాటకోసం పదునాల్గేళ్ళు వనవాసం చేశాడు. దీనివల్లనే రాముని రఘురాముడు రఘునాధుడు రఘుపతి. రాఘవేంద్రుడు మొదలైన పేర్లతో పిలవబడుతుంటాడు.

ప్రశస్తం

'రామ' యనగా రమించుట అని అర్థం. బాస మనము ఎల్లప్పుడు మన హృదయ కమలమందు వెలుగొందుతున్న ఆ శ్రీరాముని కనుగొను చుండవలె ఒకసారి పార్వతీదేవి – పరమశివుని కేనోపాయేన లఘునా విష్ణోర్నామ సహస్ర దం, విష్ణు సహస్రనామ స్తోత్రమునకు
కాస్త సూక్ష్మమైన మార్గం చెప్పమని కోరుతుంది. దానికి పరమేశ్వరుడు. ఓపార్వతీ! నేను నిరంతరము ఆ ఫలితము కొరకు జరిపించేది ఇదే సుమా!" అని ఈ క్రింది శ్లోకంతో – మంత్రోపాసన చేస్తారు.

శ్లోకం? శ్రీ రామ రామ రామేతి రమే రామే మనోరమే ఎ సహస్ర నామతత్తుల్యం రామనామ వరాననే!!

ఈ శ్లోకం మూడుమార్లు స్మరించితే ఒక్క విష్ణు సహస్రనామ పారాయణ ఫలితమే కాదు భక్తులకు శివ సహస్ర నామ పలితం కూడా లభిస్తుంది. దుష్ట శిక్షణ, శిష్ట రక్షణార్థమై, చైత్ర శుద్ధ
నవమి నాడు అనుగ్రహాలు ఉచ్ఛస్థితిలో ఉన్న కాలముందు పునర్వసు నక్షత్రంతో కూడిన కర్కాటక – లగ్నంలో పగటి సమయాన సాక్షాత్తు ఆ శ్రీహరియే కౌసల్యాపుత్రుడై ఈ భూమిపైన జన్మించిన పర్వదినాన్ని మనం శ్రీరామనవమిగా విశేషంగా జరుపుకుంటాం. ఏ భక్తులు కాశీలో జీవిస్తూ ఆ పుణ్య క్షేత్రమందు మరణిస్తారో వారి మరణ సమయాన భక్త వశంకరుడే ఈ తారకమంత్రం వారి కుడి చెవిలో చెప్పి వారికి సద్గతి కలిగిస్తాడన్నది భక్తుల ప్రగాఢ విశ్వాసం ఇక భక్త రామదాసు అయితే సరేసరి! శ్రీరామునామ గాన మధు పానాన్ని భక్తితో సేవించి శ్రీరామ నీ నామ మేమి రుచిరా ఎంతో రుచిరా మరి ఎంతో రుచిరా... అని కీర్తించాడు. మనం శ్రీరామనామాన్ని ఉచ్చరించేటప్పుడు రా అనగానే మన నోరు తెరచుకుని మనలోపల పాపాలన్ని బయటకు వచ్చి ఆ రామనామ అగ్నిజ్వాలలో పడి దహించుకుపోతాయట! అలాగనే "మ"అనే అక్షరం ఉచ్చరించినప్పుడు మననోరు మూసుకుంటుంది. కనుక బయట మనకు కనిపించే ఈ పాపాలు ఏవీ మనలోకి ప్రవేశించలేవట. అందువల్లనే మానవులకు రామనామ స్మరణ' మిక్కిలి జ్ఞానాన్ని జన్మ రాహిత్యాన్ని కలిగిస్తుందట! శ్రీరామనవమి రోజున అవీధులలో పెద్ద పెద్ద పందిళ్ళు వేసి సీతారామ కళ్యాణం చేస్తారు. ఇళ్ళల్లో కూడా యధాశక్తిగా –రాముని పూజించి వడపప్పు, పానకం, నైవేద్యం చేసి అందరు పంచుతారు.

**జై శ్రీ రామ్!!జై శ్రీ రామ్!!జై శ్రీ రామ్!!**

వ్యాసకర్త: పోతుగంటి సంపత్ కుమార్
ఇండిపెండెంట్ జర్నలిస్ట్ యాదాద్రి భువనగిరి జిల్లా.




## అగ్ని ప్రమాదానికి గురి అయ్యి సర్వం
# కోల్పోయిన కుటుంబాలను ప్రభుత్వము ఆదుకోవాలి.

- కాలిపోయిన సొమ్మును గుర్తించి తగిన నష్టపరిహారం ఇవ్వాలి.
- రెవిన్యూ వారు తక్షణ రక్షణ సహాయక చర్యలు చేపట్టాలి.
- బాదితత కుటుంబాలకు గ్రామస్తులు, స్వచ్ఛంద సేవా సంస్థలు, కుల సంఘాలు, రాజకీయా పార్టీలు అందరూ పెద్దమనసుతో ఆదుకొని అండగా నిలబడాలి.
- చర్ల మండల కేంద్రంలో ఫైర్ స్టేషన్ ని నిర్మించాలి కనీసం వేసవికాలం వరకైనా ఒక ఫైర్ ఇంజన్ ని కేటాయించాలి.
- ఫైర్ స్టేషన్ విషయంలో అధికారులు ప్రభుత్వాలు చేస్తున్న ఈ నిర్లక్ష్యం కారణంగా ప్రజలు సర్వం కోల్పోతున్నారు.
- ప్రభుత్వాలు పట్టించుకోకపోతే పోరాటం తప్ప మరో దారేలేదు.
- సిపిఐ ఎంఎల్, మాస్ లైన్ పార్టీ చర్ల మండల కార్యదర్శి కొండా కౌశిక్



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 16,**
చర్ల మండలం లింగాపురం గ్రామంలో సోమవారం రాత్రి మెడబతిని నరసింహారావు ,చందు అనే రైతుల గుడిసెలు అగ్ని ప్రమాదానికి గురి అయ్యాయి మొత్తం దగ్ధం అయ్యా సర్వం కోల్పోయిన భాదిత కుటుంబాలను సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ నాయకత్వం పరామర్శించి ధైర్యం చెప్పడం జరిగింది. ఈ సందర్భంగా చర్ల మాస్ లైన్ పార్టీ మండల కార్యదర్శి కొండా కౌశిక్ మాట్లాడుతు వేసవికాలం వచ్చిన ప్రతిసారి చర్ల మండలంలో గడ్డి గుడిసెల్లో నివసించే పేదలు ఎప్పుడు ఏ అగ్ని ప్రమాదం సంభవిస్తుందో అని ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని బిక్కుబిక్కుమంటూ బ్రతుకుతారని అన్నారు.వేసవిలో ప్రతి సంవత్సరం పదుల సంఖ్యలో ఇక్కడ ఇల్లు తగలబడి ఆ కుటుంబాల రోడ్డున పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారూ. అందులో భాగంగానే చర్ల మండలంలోని లింగాపురం గ్రామంలో సోమవారం రాత్రి 8 గంటల సమయం లో రెండు గుడిసెలు అగ్నికి ఆహుతి అయ్యాయని ఈ రెండు గుడిసెల కుటుంబాలు కూడా సర్వం కోల్పోయి రోడ్డున పడ్డారని అన్నారు. వెంటనే అధికారులు స్పందించి తక్షణ రక్షణ సహాయక చర్యలు చేపట్టాలని జరిగిన నష్టాన్ని గుర్తించి బాదిత కుటుంబాలకు నష్టపరిహారం ఇవ్వాలని తద్వారా వారిని ఆదుకోవాలని కోరారు. పెద్దమనసుతో గ్రామస్తులు పెద్దలు స్వచ్ఛంద సేవా సంస్థలు ప్రముఖులు కుల సంఘాలు ఇతర రాజకీయపార్టీల నాయకులైన వారందరూ బాధిత కుటుంబాలను తోచిన సహకారంతో అందించి అండగా నిలబడాలని పిలుపునిచ్చారు. చర్లలో ఫైర్ స్టేషన్ నిర్మించి ఉంటే లేదా వేసవికాలం వరకైనా ఒక ఫైర్ ఇంజన్ కేటాయించ బడి ఉంటే ఇంత ప్రమాదం జరిగి ఉండేది కాదని కొంతమేరకైనా ప్రమాదాల నివారించడానికి అవకాశం ఉంటుందని అన్నారు. ఎన్నో సంవత్సరాల నుంచి చర్ల మండల కేంద్రంలో ఫైర్ స్టేషన్ ని నిర్మించాలని నడిపించాలని కోరుతున్న అధికారులు పట్టించుకోకపోవడం ఎంత దుర్మార్గం అని ప్రశ్నించారు. కళ్ళ ఎదుట అగ్ని ప్రమాదానికి గురై ప్రజలు రోడ్డున పడుతున్న ఎందుకు స్పందించడం లేదని మండిపడ్డారు. ఇప్పటికైనా అధికారులు ప్రభుత్వం స్పందించి ఫైర్ స్టేషన్ ని లేదా ఫైర్ ఇంజన్ ని చర్ల మండల కేంద్రంలో కేటాయించాలని అన్నారు.లేని ఎడల తప్పకుండా పోరాటం నిర్వహిస్తామని హెచ్చరించారు.

## పేద కుటుంబానికి
# నిత్యావసరాల వితరణ



**సీ కే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునిర్.** ఉపాధి లేక ఇబ్బంది పడుతున్న ఓ పేద కుటుంబానికి సత్తుపల్లి ప్రాంతానికి చెందిన సుధా హెర్బల్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్,సనాతన ఆయుర్వేద వైద్యురాలు డాక్టర్ కొనకళ్ళ సుధారాణి అండగా నిలిచారు. మంగళవారం ఆ కుటుంబానికి నెలకు సరిపడా నిత్యవసర వస్తువులను అందించారు. సత్తుపల్లి పట్టణానికి చెందిన షేక్ లాల్ మియా వృత్తిరీత్యా దినసరి కార్మికుడు. కొద్దిరోజులుగా సరైన పని లేక ఇంటి వద్ద ఉంటున్నాడు. పూట గడవడం కూడా కష్టమైపోతోంది.అతడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఈ నేపథ్యంలో అతని పరిస్థితి తెలుసుకున్న సుధారాణి మంగళవారం ఆ కుటుంబానికి బియ్యం, నెలకు సరిపడా నిత్యవసర వస్తువులను అందించి తన దాతృత్వాన్ని చాటుకున్నారు.

# ప్రయివేటు స్కూల్స్ ఉపాధ్యాయుల ఆత్మీయ సదస్సుకు టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పాశం సునీల్ కుమార్ ను ఆహ్వానించిన ఉపాధ్యాయులు

**తిరుపతి జిల్లా గూడూరు సి కె న్యూస్ ప్రతినిధి (16-04-2024)**టీడీపీ గెలిస్తే గూడూరును నెల్లూరులో కలిపేస్తాం
తొలి సంతకం డీఎస్సీ పైనే
ప్రయివేటు ఉద్యోగులకూ హెల్త్ కార్డుల మంజూరు
వలస పక్షులను నమ్మకండి
ఓడినా.. గెలిచినా.. గూడూరులోనే ఉంటా..ఫోటో రైటప్స్ :
16జీడీఆర్1 మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే
16జీడీఆర్2 - మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ ను సన్మానిస్తున్న ప్రయివేట్ స్కూల్స్ యాజమాన్యం
16జీడీఆర్3 - హాజరైన ఉపాధ్యాయులు
16జీడీఆర్4 - మాట్లాడుతున్న ఎస్వీ ఆర్ట్స్ కళాశాల కరెస్పాండెంట్



తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే గూడూరును యథాతథంగా నెల్లూరు జిల్లాలోనే కలిపేస్తామని మాజీ ఎమ్మెల్యే, టీడీపీ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పాశం సునీల్ కుమార్ అన్నారు. మంగళవారం గూడూరు రెండవ పట్టణంలోని కాస్మోపాలిటన్ క్లబ్ ఫంక్షన్ హాలులో అపస్మా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పట్టణ ప్రయివేటు స్కూల్స్ ఉపాధ్యాయుల ఆత్మీయ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీడీపీ అధికారంలోకి వస్తే గూడూరును తిరుపతి జిల్లా నుండి వేరుచేసి నెల్లూరులోనే కలిపేస్తామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా
ప్రయివేటు ఉపాధ్యాయులకూ హెల్త్ కార్డుల మంజూరు చేస్తామన్నారు.
సీపీఎస్ పై అసెంబ్లీలో గళం విప్పిన ఒకే ఒక్క ఎమ్మెల్యేనన్నారు. ప్రయివేటు ఉపాధ్యాయులకు
ఇళ్ల స్థలాలు మంజూరు చేస్తామన్నారు.
ఓడినా గెలిచినా గూడూరులో ఉంటానన్నారు. మీతోనే ఉంటా,అందరికీ అందుబాటులో ఉంటానని స్పష్టం చేశారు.
వలస పక్షులను నమ్మొద్దని, ఓడినా, గెలిచినా కనబడరన్నారు.
రాష్ట్రం బాగు పడాలన్నా, మన బిడ్డల భవిష్యత్తు బాగుపడాలన్నా టీడీపీని గెలిపించుకోవాలన్నారు.
రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తొలి సంతకం డీఎస్సీ నోటిఫికేషన్ పై పెడుతారన్నారు. 20 లక్షల ఉద్యోగాల టీడీపీ ప్రభుత్వం లక్ష్యమన్నారు. 40 ఏళ్లలోపు నిరుద్యోగులకు 3 వేలు నిరుద్యోగ భృతి అందిస్తామన్నారు.
ఏడాదికి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు అందిస్తామన్నారు. మహిళలకు బస్సులలో ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తామన్నారు. 19 నుండి 50 ఏళ్ల వరకూ ప్రతి మహిళకూ రూ. 1500 నెలనెలా అందిస్తామన్నారు. ఎంతమంది పిల్లలున్నా అమ్మ ఒడి కింద ఒక్కొక్క విద్యార్థికి 15 వేల రూపాయలు అందిస్తామన్నారు.
శాశ్వత మంచినీటి వసతి కోసం గూడూరులో సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ నిర్మిస్తాన్నారు.
రైతులకు ఏడాదికి రూ. 20 వేలు అందిస్తామన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకుని ఈసారి ఎన్నికల్లో టీడీపీ సైకిల్ గుర్తుకు ఓటువేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఎస్వీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల కరెస్పాండెంట్ కేఆర్. రెడ్డి మాట్లాడుతూ ఈ ప్రభుత్వ హయాంలో మద్యం ఏరులై పారుతోందని, మహిళల పుస్తెలు తెగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. దళితులపై దాడులు, ప్రశ్నించిన వారిని హత్య చేసి పార్శిల్ ఇళ్లకూ పంపడం, చెత్త పన్ను, ఇంటి పన్నులను మూడు రెట్లు పెంచేయడం గమనిస్తూనే ఉన్నామన్నారు. స్థానికుడు, అనుభవజ్ఞుడైన పాశం సునీల్ కుమార్ సైకిల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలన్నారు. అలాగే ఉపాధ్యాయులు వారి కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితుల ఓట్లు వేయించాలని కోరారు. అంతకుముందు వివిధ ప్రయివేటు స్కూల్స్ నిర్వాహకులు ఆజీ ఎమ్మెల్యేని శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నంది మండలం బాలకృష్ణమనాయుడు, దశరథరామిరెడ్డి, టీడీపీ నాయకులు బిల్లు చెంచురామయ్య, ఎండీ. అబ్దుల్ రహీం, చాన్ బాష, మస్తాన్ నాయుడు, నవకోటినాయుడు, చంద్రమోహన్, పవన్ కుమార్, రూపవతి మల్లి, జమీర్, పట్టణ ప్రయివేటు స్కూల్స్ ఉపాధ్యాయులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## స్ట్రాంగ్ రూంల వద్ద భద్రత ఏర్పాట్లను పరిశీలించిన ప్రకాశం జిల్లా ఎస్పీ



**సి కె న్యూస్ ఒంగోలు ప్రతినిధి (రవికుమార్ గొగులమూడి)**
సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఒంగోలు పార్లమెంట్ మరియు అసెంబ్లీ నియోజకవర్గానికి సంబధించి ఒంగోలు ట్రిపుల్ ఐటీ లో ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ మరియు కొండపి అసెంబ్లీ మరియు ఒంగోలు పార్లమెంట్ నియోజకవర్గానికి సంబధించి రైజ్ ఇంజనీరింగ్ కాలేజీలో ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూములు మరియు కౌంటింగ్ కేంద్రాలను మంగళవారం జిల్లా ఎస్పీ గరుడ్ సుమిత్ సునీల్. పరిశీలించి అక్కడ భద్రత మరియు బందోబస్త్ ఏర్పాట్లపై పోలీసు అధికారులకు పలు సూచనలు తెలియజేశారు.
స్ట్రాంగ్ రూమ్ లు, చుట్టుపక్కల ప్రాంతాలను, ప్రధాన మార్గాలను పరిశీలించి, రక్షణ పరంగా ఎన్నికల కమీషన్ మార్గదర్శకాల ప్రకారం పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని, పటిష్ట భద్రత చర్యలు చేపట్టాలన్నారు. కౌంటింగ్ కేంద్రాల బారికేడ్లు ఏర్పాటు చేయాలని, కేంద్ర సాయుద దళాలు మరియు లోకల్ పోలీసులతో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలి, స్ట్రాంగ్ రూమ్ వద్ద గార్డ్స్ ని తనిఖీ చేసి 24%శ%7 అప్రమత్తంగా ఉండాలని, స్థానిక అధికారులు స్ట్రాంగ్ రూంలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తుండాలని ఆదేశించారు.
ఎస్పీ వెంట ఒంగోలు ఆర్డీఓ సుబ్బారెడ్డి, ఒంగోలు డిఎస్పీ యం.కిషోర్ బాబు, ఒంగోలు తాలూకా సీఐ భక్తవత్సల రెడ్డి, సింగరాయకొండ సిఐ రంగనాథ్ తదితరులు ఉన్నారు.

## బూర్గంపాడు మండల ప్రజలకు శ్రీరామనవమి శుభాకాంక్షలు.

తెలియజేసిన బూర్గంపాడు మండల జడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 16,**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండల ప్రజలు, ప్రజా ప్రతిధులకు, పార్టీ నేతలకు కార్యకర్తలకు, పార్టీ అనుబంధ సంఘాల ప్రతినిధులకు, అభిమానులకు మండల జడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత శ్రీరామనవమి పర్వదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు ఆమె ఒక ప్రకటనలో తెలిపారు , ఈ సందర్భంగా బూర్గంపాడు మండల జడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత మాట్లాడుతూ దేశవ్యాప్తంగా జరిగే పండుగ శ్రీరామనవమి అన్నారు నవమి సందర్భంగా కుటుంబాలు శోభయామానంతో కలకలాడుతూ కనిపించాలని కోరారు ప్రజలు ఆయురారోగ్యాలు సుఖశాంతులతో సంతోషంగా ఉండాలని కాంక్షించారు, లోక కళ్యాణం కోసం భగవంతుడు శ్రీరాముడి రూపంలో మానవజన్మ పొందారని , యావత్ మానవాళికి శ్రీరాముని జీవితం ఆదర్శ ప్రాయమని పేర్కొన్నారు, తల్లిదండ్రులు తమ్ముళ్లు భార్య బిడ్డల పట్ల ఆయన చూపిన ప్రేమానురాగాలు ప్రస్తుత కుటుంబ వ్యవస్థకు ఆదర్శనీయమన్నారు, రాజ్యాధికార ఇంటి పెద్దగా రాముడి సేవలు వెల కట్టలేవని పేర్కొన్నారు, సీతారాముల పవిత్ర లోక కళ్యాణాన్ని పవిత్ర భద్రాచలంలో ఎంతో అంగరంగ వైభవంగా జరగటం సంతోషకరమన్నారు...

## అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 16,**భద్రాచలంలో శాంతి నగర్ కాలనీ నందు శ్రీ సీతా రామ చంద్రస్వామి వారి కళ్యాణం మహోత్సవము సందర్భంగా దాసరి వెంకటనారాయణ - హారతి దంపతులు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ అన్నదాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు చేతుల మీదుగా ప్రారంభించారు. భద్రాచలం వచ్చిన రామ భక్తులకు అన్నదానం నిర్వహించిన దాసరి వెంకట నారాయణ కుటుంబానికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తాళ్లపల్లి రమేష్ గౌడ్, హరీష్, యలమంచిలి చిన్ను తదితరులు పాల్గొన్నారు...

## ఒక్క అవకాశం ఇవ్వండి అభివృద్ధి అంటే ఏంటో చూపిస్తా.

● బిజెపి అభ్యర్థి వినోద్ రావు.

**సీకే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునిర్.**ఖమ్మం పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా భాజపా పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు వేంసూరు మండలంలో మండల అధ్యక్షులు రాంబాబు ఆధ్వర్యంలో మండలంలోని మర్లపాడు, కందుకూరు దుద్దేపూడి, గ్రామాలలో విస్తృత పర్యటన చేశారు, ప్రతి గ్రామంలో అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మర్లపాడు గ్రామ మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. గ్రామాల ప్రజలకు కేంద్ర ప్రభుత్వ పథకాల గురించి తెలియజేసారు. వినోద్ రావు మాట్లాడుతూ గతంలో ఎన్నికైన ప్రజా ప్రతినిధులు జిల్లాలో సరైన విద్య, వైద్య వసతుల గురించి పట్టించుకోలేదు అన్నారు. కరోనా కష్టకాలం నుండి ఉచిత రేషన్ బియ్యం ఇస్తుంది నరేంద్రమోది ప్రభుత్వం అని అన్నారు.రాబోయే ఎన్నికలు ధర్మానికి అధర్మానికి జరుగుతున్నాయని అన్నారు. ఈసారి తనని ఆశీర్వదించి ఎంపీగా గెలిపిస్తే జిల్లా అభివృద్ధికి కృషి చేస్తానని చెప్పారు. ఈకార్యక్రమంలో పార్లమెంట్ ఇన్చార్జి



నంబూరి రామలింగేశ్వర, అసెంబ్లీ కన్వీనర్ వీరం రాజు, జిల్లా ప్రధాన కర్యదర్శి శ్యామ్ రాథోడ్, మట్టా ప్రసాద్ బాలకృష్ణ రెడ్డి, జిల్లా కార్యదర్శులు నాయుడు రాఘవ, సుదర్శన్ మిశ్రా, జిల్లా అధికార ప్రతినిధి పగిడాల మధు, కిసాన్ మోర్చ జిల్లా అధ్యక్షులు చావా కిరణ్ మాదిరాజు శ్రీనివాస్ దొడ్డపురాని కృష్ణయ్య చంద్రమోహన్ రెడ్డి ప్రభాకర్ రెడ్డి రఘునాథరెడ్డి మహేష్ కృష్ణ మాదిరాజు శ్రీనివాస్ చల్లాపిరెడ్డి వెంకటరెడ్డి ఇతర మండల నాయకులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కూనంనేని పై కేసు నమోదు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 16,**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, కొత్తగూడెం ఎమ్మెల్యే సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు పై కేసు నమోదు అయింది. పాల్వంచ ఎంపీడీవో విజయ భాస్కర్ రెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు.
ఎన్నికల కోడ్ పాటించకుండా నిబంధనలకు విరుద్ధంగా ఎమ్మెల్యే కూనంనేని సమావేశం నిర్వహించారంటూ ఫిర్యాదులో పేర్కొన్న అధికారి విజయ్ భాస్కర్ రెడ్డి.
సెక్షన్ 188, 171- సీ కింద ఎమ్మెల్యే కూనంనేని పై కేసు నమోదు చేసిన పాల్వంచ పోలీసులు.
మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ను ఎమ్మెల్యే కూనంనేని ఉల్లంఘించారని ఎన్నికల ప్రధాన అధికారి వికాస్ రాజ్ కు ఆధారాలతో సహా ఫిర్యాదు చేసిన బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎర్రా కామేష్.

## డీజిల్ ట్యాంకర్ బోల్తా.




సి కి న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునీర్.

మంగళవారం స్థానిక బస్టాండ్ సెంటర్లో డీజిల్ ట్యాంకర్ అదుపుతప్పి రోడ్డుపై బోల్తా పడిన సంఘటన చోటు చేసుకున్నది. ద్విచక్ర వాహనం అడ్డురావడంతో సడన్ బ్రేక్ ఫ్రీగా డీజిల్ ట్యాంకర్ బోల్తా కొట్టడం జరిగింది ట్యాంకర్ రోడ్డుపై అడ్డంగా పడటం వల్ల ట్రాఫిక్ అధికంగా అవ్వకుండా క్రేన్ సహాయంతో పోలీసులు లారీని పైకి లేపి పోలీస్ స్టేషన్ కు తరలించారు . ఈ లారీ ఉత్తరప్రదేశ్ నుంచి కర్ణాటక కు వెళుతున్న తరుణంలో ఈ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ఎవరికి ఎటువంటి అపాయం జరగలేదని ప్రజల సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## ఎంపీ అభ్యర్థిగా చామల కిరణ్ కుమార్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలి.



పాల్గొన్న వలిగొండ మండలం సీనియర్ నాయకులు.

**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఏప్రిల్ 16.**
యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని బోనగిరి పార్లమెంటు ముఖ్య కార్యకర్తల సమావేశం భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించినారు ముఖ్య అతిథులుగా పార్లమెంటు ఇన్చార్జి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి. మాట్లాడుతూ. రాష్ట్రంలో బిజెపి పార్టీ టిఆర్ఎస్ పార్టీ ఒకటే రెండు పార్టీలను నమ్మి మోసపోవద్దు. పదేళ్ల కాలంలో టిఆర్ఎస్ పార్టీ తెలంగాణ ప్రజలను మోసం చేసి రాష్ట్రాన్ని అప్పులపాలు చేసింది. నరేంద్ర మోడీ మాయమాటలతో కాలయాపన చేసి బడుగు బలహీన వర్గాలను మోసం చేసిన వ్యక్తి ఆయన కాలంలో ధనవంతులు మాత్రమే బాగుపడ్డారు నిరుపేదల కుటుంబాలు ఆగమైనాయి ఇకనైనా వారి మాటలు నమ్మవద్దు. కాంగ్రెస్ కార్యకర్తలు ఒక సైనికుల పనిచేసి చేయ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రతి ఒక్కరు ఇంటింటికి గడపగడపకు తిరుగుతూ చామల కిరణ్ కుమార్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే భువనగిరి నియోజకవర్గం అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని ఈ సభాముఖంగా కార్యకర్తలకు వాగ్దానం చేసి మాట్లాడినారు. ఈ కార్యక్రమంలో వలిగొండ ఎంపీపీ నూతి రమేష్ రాజు జెడ్పిటిసి వాకిటి పద్మ అనంతరెడ్డి వైస్ ఎంపీపీ ఉమా బాల నరసింహ. మండల నాయకులు బద్దం సంజీవరెడ్డి మామిడి సత్తిరెడ్డి. తుమ్మల శ్రీనివాస్ తుమ్మల యుగంధర్ రెడ్డి గరిసె రవి చెరుకు శివయ్య గౌడ్ ఈతాపు రాములు పులిపాలుపుల రాములు గౌడ్ రసూల్ పాశం సత్తిరెడ్డి కనుకల కిష్టయ్య పలుసం సతీష్ గౌడ్ వంగాల అశోకు గౌడ్. మరియు జిల్లా నాయకులు మండల నాయకులు గ్రామ శాఖ అధ్యక్షులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సమక్షంలో భారీగా కాంగ్రెస్ పార్టీ లోకి చేరికలు....



**సి కే న్యూస్ (యాదగిరి) మోటకొండూర్ ప్రతినిధి ఏప్రిల్ 16:**యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలం మేడికుంటపల్లి గ్రామం నుండి పెద్ద ఎత్తున్న ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అండెం సంజీవ రెడ్డి సమక్షంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు యేల్లంల సంజీవరెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం యదగిరిగుట్ట బీర్ల నిలయంలో కాంగ్రెస్ పార్టీ లోకి చేరారు. ఈ సందర్భంగా వారికి కాంగ్రెస్ కండువా కప్పి ఎమ్మెల్యే విప్ బీర్ల ఐలయ్య పార్టీ లోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీ లోకి చేరిన వారిలో పన్నాల బుచ్చి రెడ్డి,అంజి రెడ్డి,రామిడి మల్లారెడ్డి,పన్నాల ప్రతాపరెడ్డి,పన్నాల విట్టల్ రెడ్డి,పన్నాల రామ్ రెడ్డి,కొత్తపేట చంద్రయ్య,కొత్తపేట పెద్ద చంద్రయ్య,బుచ్చిరెడ్డి,మల్లారెడ్డి,విట్టల్,మల్లేష్,శంకర్ రెడ్డి, నరసయ్య,స్వామి,తదితరులు,కాంగ్రెస్ లోకి చేరారు.

# తెలుగువారి ప్రాచీన నృత్యం కూచిపూడి.

- మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ యోగేంద్ర సింగ్.
- విశ్వశాంతి లో అలరించిన నృత్యోత్సవం.




**సీ కే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునిర్.** తెలుగువారి ప్రాచీన నృత్యం కూచిపూడి కి దేశ , విదేశాలలో ఆదరణ లభించడం మనకు గర్వకారణమని సత్తుపల్లి మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ యోగేంద్ర సింగ్ జాదవ్ అన్నారు. ఆంధ్రప్రదేశ్లో కృష్ణా జిల్లా కూచిపూడి కి చెందిన ఈ నృత్యం ఇంతగా పేరు పొందడం తెలుగు వారికి గర్వకారణమన్నారు. విశ్వశాంతి విద్యాలయంలో గత కొద్ది నెలలుగా కూచిపూడి నృత్య శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా మంగళవారం సాంప్రదాయ దుస్తులతో జరిగిన జరిగిన నృత్య ప్రదర్శన పోటీలో పాల్గొన్న వారిని యోగేంద్ర సింగ్ జాదవ్ ప్రశంసా పత్రాలతో అభినందించారు. నృత్య శిక్షకురాలు అనూష ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో చిన్నారుల నృత్యాలు అలరించాయి. విశ్వశాంతి విద్యాలయం ప్రిన్సిపల్ పసుపులేటి నాగేశ్వరరావు, రంగస్థల కళాకారుల ఐక్యవేదిక నిర్వాహకులు రంగపురి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ... 15వ శతాబ్దంలో కూచిపూడి నృత్యం ప్రజాదరణ పొందడానికి కృషిచేసిన సిద్ధేంద్ర యోగి ఫాదర్ ఆఫ్ కూచిపూడి గా పేరు గడించడం అభినందనీయమన్నారు.

కూచపూడి నృత్య నాట్యాచారిని అనూష మాట్లాడుతూ... స్త్రీలు కూడా ఈ నృత్యం చేయడానికి సిద్ధేంద్ర యోగి కృషి చేశారన్నారు.

విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## 'రా'మగిరి మండల 'ర'హదారిపై 'ర'గడ

**'మ'తిభ్రమించిన 'మం'థని 'మ'ట్టితల్లి అత్యుత్సాహంతో మాట్లాడి ఉన్న విలువ పోగొట్టుకోకు: రామగిరి మండల కాంగ్రెస్ నాయకులు....**




**సి.కె న్యూస్ మంథని/ రామగిరి ఏప్రిల్ 16:** రామగిరి మండలంలోని లద్నాపూర్ గ్రామంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు తోట చంద్రయ్య, మంథని నియోజకవర్గ యూత్ అధ్యక్షులు బర్ల శ్రీనివాస్ అధ్యక్షతన రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు విలేకరుల సమావేశం ఏర్పాటుచేసి పెద్దపల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్ బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారం కోల్పోగానే ఇష్టారీతిగా మాట్లాడి ఉన్న విలువలను తనకు తానే మంట కలుపుకుంటున్నాడని కాంగ్రెస్ నాయకులు ఎద్దేవా చేశారు. గడిచిన బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జడ్పీ చైర్మన్ గా పుట్ట మధు ఉన్న సమయంలోనే అధిక లోడుతో నడిచిన ఇసుక లారీలతో ధ్వంసమైన రహదారులను చూసి, అధికారంలోకి వచ్చి నాలుగు నెలలు కాకముందుకే నేటి కాంగ్రెస్ ప్రభుత్వం కాలంలో జరిగినట్లు చూపించి మాట్లాడడం చూస్తుంటే పుట్ట మధుకు నిజంగానే మతిభ్రమించిందేమో అని వారు దుయ్యబట్టారు.

అధికారంలో ఉన్నన్ని రోజులు ఏనాడు ఇసుక లారీల వల్ల జరిగిన కష్టాలపై, పోయిన ప్రాణాలపై, జరిగిన ప్రమాదాలపై, పెదవి విప్పని పుట్ట మధు.. కాంగ్రెస్ ప్రజా పాలనను ఓర్వ లేక, పార్లమెంట్ ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కనీస డిపాజిట్ ఓట్ల కొరకు ప్రజా నాయకుడు మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు పై అసత్యపు వ్యాఖ్యలు చెయ్యడం మానుకోవాలని హితవు పలికారు .

రెండు సంవత్సరాల క్రితం బిఆర్ఎస్ ప్రభుత్వం లోనే ఎప్పుడో రహదారి ధ్వంసం అయిందని వాళ్ల పార్టీ నాయకులను, కార్యకర్తలను అడిగి తెలుసుకోవాలని సూచించారు..

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆరెల్లి కొమురయ్య గౌడ్, రామగిరి మండల ప్రచార కమిటీ చైర్మన్ ముస్త్యాల శ్రీనివాస్, మాజీ సర్పంచ్ స్వామి గౌడ్, సెంటనరీ కాలనీ టౌన్ ప్రెసిడెంట్ కాట%శీ% సత్యం, కొరకొప్పుల తులసి రామ్, గ్రామ శాఖ అధ్యక్షుడు తొగరి చంద్రయ్య, రామగిరి సోషల్ మీడియా ఇన్చార్జి సిద్ధ మురళీకృష్ణ, మెడగొని రాంచందర్, అడ్డూరి ప్రవీణ్, ఎడ్ల రమేష్, గండి పైడయ్య కల్వచర్ల యూత్ నాయకులు రేండ్ల కృష్ణమూర్తి, తాటి సతీష్, తాండ్ర ప్రవీణ్ కోసి ఫిట్ సెక్రటరీ రామిల్ల మనోహర్, మార్కొండ సంతోష్, కండే శంకరయ్య, ఆరెల్లి మహేందర్, సిద్ధం రామనారాయణ, గాజుల భూమయ్య తదితరులు పాల్గొన్నారు....

## కిలారి నరసింహారావు మృతదేహాన్ని పూలమాలవేసి నివాళులర్పించిన జిల్లా కాంగ్రెస్ నాయకు లు లేళ్ళ వెంకటరెడ్డి



**సీకే న్యూస్ వైరా నియోజకవర్గ ప్రతినిధి బాధావత్ హాథిరాం నాయక్:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైరా నియోజకవర్గం జూలూరుపాడు మండలం బేతాళపాడు గ్రామంలో కిలారి నరసింహారావు యాక్సిడెంట్ కారణం చేత స్వర్గస్తులైనారు విషయం తెలుసుకొని అక్కడికి వెళ్లి పూలమాలవేసి ఝననివాళులు అర్పించిన లికాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు మరియు జూలూరుపాడు మండల సొసైటీ (%రాజూ%) చైర్మన్ లేళ్ల వెంకటరెడ్డి గ, నర్వనేని పుల్లారావు గారు, సాయిల కృష్ణయ్య వేల్పుల నరసింహారావు త0డపు సత్యనారాయణ మిరియాల కిరణ్ కుమార్, చలమల నరసింహారావు,పుప్పాల నరసింహారావు , చౌడం లక్ష్మీనారాయణ, పెద్దలు గ్రామస్తులు తదితరులు పాల్గొనడం జరిగింది

# ఫైర్ స్టేషన్ కల కలగానే మిగిలిపోయింది.

**కాలం గడుస్తున్న ప్రభుత్వాలు మారినా పట్టించుకోని పాలకులు.**

**న్యూడెమోక్రసీ నాయకులు ముసలి సతీష్.**



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి,( సాయి కౌశిక్),ఏప్రిల్ 16,** ప్రభుత్వాలు మారిన చర్ల మండలంకు మాత్రం అగ్నిమాపక కేంద్రం రావడం లేదని అగ్ని ప్రమాదాలకు భయభ్రాంతులకు గురవుతున్న పురిగుడిశ ప్రజలు ఇటీవల కాలంలోఎన్నో అగ్నిప్రమాదాలు చోటుచేసుకున్న విద్యుత్ షాక్ సరక్యూట్ తో పంటలు కాలిపోయిన ఫైర్ స్టేషన్ ఏర్పాటు చెయ్యాలని అనేక పోరాటాలు చేసిన పాలకులలో ఎటువంటి చలనం లేదని న్యూడెమోక్రసీ చర్ల దుమ్ముగూడెం సబ్ డివిజన్ కార్యదర్శి ముసలి సతీష్ అన్నారు.

చర్ల మండల కేంద్రంలో గత చాలా సంత్సరాల నుండి ఫైరు స్టేషన్ ఏర్పాటు చెయ్యాలని కమ్యూనిస్ట్ పార్టీలు అన్ని కలిసి అఖిల పక్షంగా ఏర్పడి కొట్లాడుతూనే ఉన్నాం ఐనా ఈ పాలకులకు దున్నపోతు మీద వర్షం కురిసినట్టే ఉంటుంది ఎటువంటి చలనం లేదని ఈ సందర్భంగా ముసలి సతీష్ మాట్లాడుతూ ఇంకా ఎన్ని ఇల్లు అగ్నికి ఆహుతి అయితే ఫైర్ స్టేషన్ చర్లకు వస్తుంది ఓ ఏలేటి పాలకులారా మీరెందుకు స్పందిస్తలేరు ప్రతి యాట ఊర్లకు ఊర్లు కాలిపోతున్నాయి ఇక్కడనుండి ఈ వలస ఆగవా చర్ల మండలంలో 75%శాతం రెక్కాడితేనే డొక్కాడే ప్రజలు ఉన్నారు చర్ల మండలంలో 28 పంచాయతీలు 58 గ్రామాలు 50 వేల పైబడి ప్రజానీకం ఉంది అని అయన అన్నారులిప్రతి సంవత్సరం మంటలకు గుర్రై లక్షలాది రూపాయలు నష్టం జరిగి ప్రజలంతా నిజ్రాయలుగా మారిపోతున్నారు కనికరం లేని పాలకులు కనీసం ఫైర్ స్టేషన్ ఇచ్చే పరిస్థితులలో లేరు.

**వేసవికాలం అయిపోయే లోపు ఇలాంటి సంఘటనలు ఇంకెన్ని చూడాలో?అని అయన ఆవేదన వెక్తం చేశారు.**

చర్ల మండలం లింగాపురం గ్రామంలో నిన్న రాత్రి సుమారు 8. గంటలకు 1.మేడభత్తిని చిన్న నరసింహారావు.. 2.చందు.వీరి ఇద్దరి ఇల్లులు షాక్ సర్కిట్ జరిగి మొత్తం కాలిపోయి సర్వం కోల్పోయారు దాతలుఎవరు ఉన్న ఈ కుటుంబాని సహాయం చెయ్యాలని కోరుతున్నాము..55 కిలోమీటర్ల దూరంలో ఉన్న భద్రాచలం అక్కడినుండి కుయ్యి కుయ్యి అని గంట రెండు గంటలకు భద్రాచలం నుండి ఫైర్ ఇంజన్ వచ్చే లోపు మా బ్రతుకులు మొత్తం కాలి బూడిదవుతున్నాయి సర్వం కోల్పోతున్నము తప్ప పాలకులలో ఎటువంటి మార్పు లేదు అగ్ని ప్రమాధం జరిగిన కుటుంబాలకు పక్క ఇల్లు కట్టించి ఇవ్వాలని వారి సామానులు పంట కాలిపోయినందుకు ప్రభుత్వమే బాధ్యత తీసుకోని 5.లక్షల రూపాయలు ఆర్థిక సాయం అందించాలని సిపిఐ ఎమ్మెల్ న్యూ డెమోక్రసీ పార్టీ ఆవేదన వెక్తం చేసింది ఇప్పటి కైనా మండలంలో ఉన్న నాయకులు ప్రభుత్వంతో మాట్లాడి చర్లలో అగ్నిమాపక కేంద్రాన్ని ఏర్పాటు చేసే విధంగా కృషి చేయాలని మరల ఇటువంటి ప్రమాదాలు జరగకుండా చూడవలసిన బాధ్యత ప్రభుత్వంమీదనే ఆధారపడి ఉందని దాతలు ఎవరు ఉన్న ఈ కుటుంబాన్ని ఆదుకోవాలనీ మండలంలో ఉన్న ప్రతి వాసులను నాయకులను ప్రజలను వ్యాపార వర్గాలను అధికారులను మీడియా మిత్రులను కోరుతున్నాము.

ప్రమాదంలో సర్వం కోల్పోయిన కుటుంబాలను ఆదుకోవాల్సిన బాధ్యత ఈ ప్రభుత్వంకు ఉంది అయినా నమ్మకం లెనట్టుగా వ్యవహరిస్తున్నారు. గతంలో అనేక గ్రామాల తో పాటు నిన్న రాత్రి సుమారు 8.గంటల సమయంలో లింగాపురంలో షార్ట్ సర్క్యూట్ జరిగి ఇల్లంతా కాలిపోయి బూడిద అయ్యింది రాత్రింబవళ్లు కష్టపడి రెక్కలు ముక్కలు చేసుకొని పైసా పైసా కూడా పెట్టుకుని ఇల్లు కట్టుకుంటే ఎండాకాలం వస్తే అగ్నికి ఆహుతి అయిపోయి. కన్న కలల మొత్తం బూడిద పాలవుతుంటే ఏమి చేయాలో అర్థం కాని పరిస్థితుల్లో ప్రజలందరూ అయోమయ పరిస్థితిలో ఉన్నారు.ఇప్పటికే ఎండలు పెరిగిపోయి ఉన్నాయి ఏ ప్రమాదం ఎప్పుడు జరుగుతుందో చెప్పలేని పరిస్థితి. ఇప్పటికైనా ప్రభుత్వాలు ఆలోచించి చర్ల మండలంలో ఒక ఫైర్ స్టేషన్ ఏర్పాటు చేయాలని కోరుతా ఉన్నాం.గతంలో వామపక్షంగా ఏర్పడి ప్రజల అందరితో అనేక ఆందోళన చేసి ఈ పాలకులకు ఎన్నోసార్లు విన్నవించుకున్నాం అయినా ఫలితం లేకుండా పోయింది. ఇప్పటికైనా పాలకులు ప్రభుత్వ అధికారులు ఆలోచన చేసి ఇప్పటికైనా చర్ల మండలంలో ఫైర్ స్టేషన్ నెలకొల్పాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ గా కోరుతున్నాం.ఈ కార్యక్రమంలో. సర్పంచ్ రాధా మేడ బత్తిని కమల ఎడెల్లి దేవి గుండ్ల రమేష్ జక్క చిన్నక్క మేడ బత్తిని చందు జై రాజు నరసింహ చంటి నాగేశ్వరరావు శ్రీలేఖ చిరంజీవి రాజు తదితరులు పాల్గొన్నారు

## సీ కే న్యూస్ వరుస కథనాలకు స్పందించిన అధికార యంత్రాంగం


బుధవారం | తెలంగాణ 6 సెప్టెంబర్ 2023 CK NEWS 03

కొల్లాపూర్ వయా జటప్రోలు గ్రామం లో పెబ్బేరు కు వెళ్లే జాతీయ రహదారి పరిస్థితి

సీ కె న్యూస్ ప్రత్యేక కథనం సులిగిరి తరుణ్ జర్నలిస్ట్


04 CK NEWS బుధవారం | తెలంగాణ 28 ఫిబ్రవరి 2024

"మంత్రి జూపల్లి" సొంత నియోజకవర్గంలోని

"జటప్రోలు" గ్రామ పరిస్థితి




**సీ కే న్యూస్ ప్రత్యేక కథనం సులిగిరి తరుణ్ జర్నలిస్ట్**

**సీ కే న్యూస్ ప్రతినిధి, పెంట్లవెల్లి:** పెంట్లవెల్లి మండలం జటప్రోలు గ్రామంలోని జాతీయ రహదారి గత ఐదు నెలల నుంచి చాలా ఘోరంగా మరియు ప్రయాణికులకు ఇబ్బందికరంగా ఉన్న పరిస్థితి అందరికీ తెలిసిన విషయమే అయితే విషయానికి వచ్చినట్లయితే గ్రామంలోని ఉన్న జాతీయ రహదారి పట్ల గ్రామ సి కె న్యూస్ జర్నలిస్ట్ తరుణ్ జటప్రోలు గ్రామ జాతీయ రహదారి పై ఎన్నో వరుస వార్త కథనాలు రాయగా కొల్లాపూర్ నియోజక వర్గ మరియు రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు మరియు అధికారులు స్పందించి గత వారం రోజుల నుంచి గ్రామంలో జాతీయ రహదారి పనులు వేగంగా నిర్వహించి సోమవారం, మంగళవారం రోడ్డు పనులు పూర్తి చేయడం జరిగింది ప్రస్తుతం గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు

# బిజెపి పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు గెలుపుకై ఇంటింట ప్రచారం





**సీకే న్యూస్ ప్రతినిధి వైరా నియోజకవర్గంలో బాదావత్ హాథిరాం నాయక్:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండలంలో ఖమ్మం పార్లమెంట్ బిజెపి అభ్యర్థి తాండ్ర వినోద రావు గెలుపు కోసం కాకర్ల ,దుబ్బ తండా, ముద్దులగూడెం, అనంతారం గ్రామాలలో ఇంటింటి ప్రచారంలో బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి చిలుకూరి రమేష్ పాల్గొన్నారు, వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం పది సంవత్సరాలుగా పేద ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు చేపట్టినారు, పేదలకు ఉచితంగా బియ్యాన్ని కేంద్ర ప్రభుత్వం అందజేస్తున్నది, అంతేకాకుండా గ్రామాల్లో ఈరోజు సిసి రోడ్లు గాని, గ్రామపంచాయతీకి నిధులు గాని, వీధిలైట్లో గాని ,పనికి ఆహారం పథకం కింద కూలీలకు ఇచ్చే నిధులు కానీ మొత్తం కేంద్ర నిధులు తోటే ఈరోజు గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయి, కేంద్రం ఇచ్చే నిధులను కూడా రాష్ట్ర ప్రభుత్వాలు సక్రమంగా ఉపయోగించుకోవడం లేదు ,మోదీ ప్రభుత్వం 10 సంవత్సరాల్లో ఒక చిన్న అవినీతి మచ్చ కూడా లేకుండా నీతివంతమైన పాలన అందిస్తున్న మోడీ ప్రభుత్వం. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి రావడానికి అనేకమైన సాధ్యం కానీ వాగ్దానాలు చేసి వంద రోజుల్లో అమలు చేస్తాం అన్న పథకాలను అమలు చేయలేదు, మరియు రైతులకు రైతుబంధు ఇవ్వలేదు, రుణమాఫీ చేయలేదు, భూమిలేని నిరుపేదలకు 12 వేల రూపాయలు వేస్తానని ,దళిత బంధు ,గిరిజన బంధు హామీలు నిలబెట్టుకోలేదు, నిరుద్యోగులకు నెలకు నాలుగు వేల రూపాయల పెన్షన్ ఇస్తానని, ఒక్క ఇంట్లో ఇద్దరు వృద్ధులు ఉంటే ఇద్దరికి నెలకు 4000 పెన్షన్ ఇస్తానని ఇవ్వలేదు, పేద ప్రజలను మోసం చేసి అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ లబ్ధి పొందినది ,కానీ ఇప్పుడు జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఎవరూ నమ్మడం లేదు. బిఆర్ఎస్ పార్టీని ప్రజలు తిరస్కరించారు, ఇంకా ఆ పార్టీకి వైపు ప్రజలు చూడటం లేదు, ఎక్కడ మాట్లాడుకున్నా రాబోయే ఎన్నికల్లో కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఏర్పడుతున్నది అని చెప్పి ప్రజలు మరియు అన్ని పార్టీలు కూడా మాట్లాడుకుంటున్నారు, కావున ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి వినోద రావు గెలిపించినట్లయితే, మూడోసారి కూడా మోదీ ప్రభుత్వం కేంద్రంలో అధికారం బిజెపి ప్రభుత్వం కాబట్టి మన ఖమ్మం పార్లమెంటుకు కూడా అత్యధిక నిధులు తీయటానికి ఆస్కారం ఉంటది ,కావున ప్రజలందరూ కూడా ఆలోచించి మంచి నిర్ణయం తీసుకొని ఖమ్మం పార్లమెంటు బీజేపీ అభ్యర్థిని వినోదరావుని గెలిపించాలని బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి చిలుకూరి రమేష్ ప్రజలను కోరినారు

ఈ కార్యక్రమంలో ఆదివాసి జిల్లా అధ్యక్షులు తెల్లం నరసింహారావు, బిజెపి మండల అధ్యక్షుడు సిరిపురం ప్రసాద్ ,గిరిజన మోర్చా మండల అధ్యక్షుడు భూక్య రవి, చర్ల రమేష్, కర్నాటి వీరభద్రం, రాచబంటి భాస్కర్ ,కళ్యాణపు వెంకటప్పయ్య ,మరియు బిజెపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ఎన్డీఏ కూటమిఅభ్యర్థుల విజయం తధ్యం:తీగలచంద్రశేఖర్ రావు

**గ్రామాల్లో ఎక్కడ కూడా కానరాని అభివృద్ధి.**



**తిరుపతి జిల్లా గూడూరు సి కె న్యూస్ ప్రతినిధి (16-04-2024)** జరగనున్న ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి అభ్యర్థుల విజయం ఖాయమని ఉమ్మడి నెల్లూరుజిల్లా ఉపాధ్యక్షులు తీగల చంద్రశేఖర్ రావు అన్నారు. గూడూరు మండలంలోని కాంద్ర గ్రామంలో మంగళవారం జనసేన పార్టీ ఆధ్వర్యంలో టీడీపీ నాయకులతో కలిసి షణ్ముఖవ్యూహం, సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరిస్తూ ఎన్డీఏ అభ్యర్థులైన గూడూరు నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి పాశం సునీల్ కుమార్ ని, తిరుపతి ఎంపీ అభ్యర్థి గా డాక్టర్ వెలగపల్లి వరప్రసాద్ రావు ను గెలిపించాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామాల్లో దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న సమస్యలకు వైసీపీ ప్రభుత్వం పరిష్కారం చూపించలేదని, గడచిన ఐదు ఏళ్ళల్లో గ్రామాల్లో ఒక్క అభివృద్ధి కార్యక్రమం చేపట్టలేకపోయిందన్నారు. ఎన్డిఏ కూటమి మహిళలు కోసమే ప్రత్యేకంగా సంక్షేమ పథకాలకు రూపకల్పన చేసిందని,జరగనున్న ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి పాశం సునిల్ కుమార్ కు సైకిల్ గుర్తుపై, ఎంపీ అభ్యర్థి వెలగపూడి వరప్రసాద్ కు కమలం గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జనసేన, తెలుగుదేశం,బిజెపి నాయకులు పాలిచెర్ల భాస్కర్, నవీన్ రాజు, జగదీష్ రాజు, దశ్యంత్ రాజు, మణి, మోహన్ రాజు, భూపతి రాజు, నవీన్ శ్రీనాథ్, పెంచలయ్య, దావుద్, శ్రీను, బాలు, ప్రభాకర్, వెంకటేష్, మహేష్, రఫీ పాల్గొన్నారు.

# గిరిజనులకు ఐటీడీఏ ద్వారా తప్పనిసరిగా చేయూత అందించాలి.






● తెలంగాణ రాష్ట్ర చీఫ్ సెక్రటరీ శాంతి కుమారి.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి,( సాయి కౌశిక్),ఏప్రిల్ 16,**
ఏజెన్సీ ఏరియా పరిధిలోని గిరిజన గ్రామాలలో నివసిస్తున్న ఆదివాసి గిరిజన కుటుంబాలకు తప్పని సరిగా ఐటీడీఏ ద్వారా తప్పనిసరిగా చేయూత అందించాలని తెలంగాణ రాష్ట్ర చీఫ్ సెక్రటరీ శాంతి కుమారి అన్నారు.
మంగళవారం నాడు భద్రాచలంలోని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి చాంబర్లో ఐటీడీఏ లోని యూనిట్ అధికారులతో గిరిజనులకు అందిస్తున్న వివిధ పథకాలపై ఆమె సమీక్షించారు. ఐటీడీఏ కార్యాలయా నికి వచ్చిన చీఫ్ సెక్రటరీ శాంతి కుమారికి ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి స్వాగతం పలికారు.
అనంతరం ఉమ్మడి ఖమ్మం జిల్లా మంజనీటి సమస్య స్పెషల్ ఆఫీసర్ సురేంద్రమోహన్ ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ప్రతిక్ జైన్ తో కలిసి గిరిజన గ్రామాలలో గిరిజనులకు ప్రవేశపెడుతున్న అభివృద్ధి పనుల గురించి అధికారులను అడిగి తెలుసు కొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గిరిజన కుటుంబాలలోని గిరిజన విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని ముఖ్యంగా గిరిజన సంక్షేమ శాఖలోని ఆశ్రమ పాఠశాలలు, గురుకులాల లో చదువుతున్న గిరిజన విద్యార్థిని విద్యార్థులకు ప్రత్యేకమైన బోధన తో పాటు మెనూ ప్రకారం అందించాలని గిరిజన విద్యార్థులు ప్రైమరీ నుంచి వారి యొక్క విద్య పటిష్ఠంగా ఉండాలని అన్నారు. అలాగే గిరిజనుల సేకరిస్తున్న అటవీ ఫలాలు మధ్య దళారులు పాలు కాకుండా జిసిసి అధికారులు నేరుగా డిఆర్ డిపోలకే విక్రయించే లా చూడాలని ముఖ్యంగా గిరిజన గ్రామాలలో గ్రామాల వారీగా ఇప్ప పూల నర్సరీలను ఏర్పాటు చేయాలని దాని ద్వారా గిరిజనులకు ఉపాధి కల్పించ వచ్చని అన్నారు. అలాగే బడి ఈడు పిల్లలు బయట ఉండకుండా అందరిని పాఠశాలల్లో చేర్పించాలని ఆశ్రమ పాఠశాలల్లో టీచర్లు స్థానికంగా ఉండి గిరిజన విద్యార్థులకు విద్యా బోధనలు నేర్పించాలని అన్నారు. రక్తహీనత ఉన్న పిల్లలను గుర్తించి తప్పని సరిగా ఎన్ ఆర్ సి లో చేర్పించి న్యూట్రిషన్ అందించే విధంగా చూడాలని అలాగే కొండ రెడ్ల గ్రామాలకు అన్ని రకాల వసతి సౌకర్యాలు కలిపించాలని అన్నారు. గిరిజన గ్రామాలలోని పాఠశాలలు అంగన్వాడి సెంటర్లు సబ్ సెంటర్లు పీహెచ్సీలు గ్రామ పంచాయతీలను సంబంధిత అధికారులు పర్యటనలకు వెళ్ళినప్పుడు తప్పనిసరిగా తనిఖీ చేస్తూ ఉండాలని ఈ విధంగా చేస్తే దాంట్లో పనిచేస్తున్న సిబ్బంది క్రమం తప్పకుండా ప్రతిరోజు విధులకు హాజరవుతారని గిరిజనులకు తప్పనిసరిగా కావలసిన పనులు జరుగుతాయని అన్నారు. గిరిజనుల పోడు భూములకు సంబంధించి న సమస్యలు తప్పనిసరిగా త్వరలో పరిష్కరిస్తామని అన్నారు. అనంతరం జిసిసి ద్వారా ఏర్పాటు చేసిన నిత్యవసర వస్తువుల స్టాలును సందర్శించారు.
ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్ డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ తానాజీ డి ఎం జిసిసి విజయ్ కుమార్ ఎస్ ఓ సురేష్ బాబు డి టి ఆర్ ఓ ఎఫ్ ఆర్ శ్రీనివాస్ ఆర్ సి ఓ గురుకులం ప్రసాదరావు ఏడి అగ్రికల్చర్ భాస్కరన్ తదితరులు పాల్గొన్నారు.

# మరణించిన వ్యక్తి కుటుంబాన్నిపరామర్శించిన .ఎన్ ఎం ఆర్ ట్రస్ట్ సభ్యులు



**చేగుంట ఏప్రిల్ 16 సి కే న్యూస్:**మెదక్ జిల్లా.ఉమ్మడి చేగుంట మండలం చెట్ల తిమ్మాయిపల్లి గ్రామంలో నిఖిల్ అనే అబ్బాయి కి నిన్న తూప్రాన్ దగ్గర ఆటో కార్ డీ కొనగా మరణించిన విషయం తెలుసుకున్న దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు మెదక్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి నీలం మధు ఆదేశానుసారం వారి టీం సభ్యులు నేడు మహేష్ మరియు చేగుంట మండల అద్యక్షులువడ్ల నవీన్ కుమార్ వారి ఆధ్వర్యంలో బాధిత కుటుంబ సభ్యులకు పరమాశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అద్యక్షులు వడ్ల నవీన్ కుమార్, నీలం మధు టీం సభ్యులు మహేష్,,జనరల్ సెక్రెటరీ కాశబోయిన మహేష్, చౌదరీ శ్రీనివాస్, ఎక్స ఎంపీటీసీ ఆంజగౌడ్,ఎక్స సర్పంచ్ జగన్ గౌడ్,సీనియర్ నాయకులు శ్రీను నాయక్,మహేష్, మియాఖన్,రవి,ఉప్ప సర్పంచ్ రాజు,గ్రామ అద్యక్షులు పోచయ్య,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# నమ్మక ద్రోహులకు బుద్ధి చెప్పండి

**నమ్మకస్తులను ఆదరించండి**

**వైసీపీ రాష్ట్ర కార్యదర్శి పేర్నాటి పిలుపు మాట్లాడుతున్న వైసీపీ రాష్ట్ర కార్యదర్శి పేర్నాటి శ్యామ్ ప్రసాద్ రెడ్డి**



**తిరుపతి జిల్లా గూడూరు సి కె న్యూస్ ప్రతినిధి (16-04-2024)**నమ్మకస్తులను ఆదరించి నమ్మకద్రోహులకు రానున్న ఎన్నికలలో తగిన గుణపాఠం చెప్పాలని వైసీపీ రాష్ట్ర కార్యదర్శి పేర్నాటి శ్యామ్ ప్రసాద్ రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం కోట మండలంలో వైసీపీ అభ్యర్థి మేరిగ మురళీధర్, వైసీపీ నాయకులతో కలిసి ముమ్మర ప్రచారం నిర్వహించారు. వంజివాక దళిత కాలనీలో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధర్మానికి అధర్మానికి నడుమ జరుగుతున్నళయుద్ధంలో ప్రజలందరూ ధర్మం వైపు నిలబడాలని పిలుపునిచ్చారు. వైఎస్ జగన్మోహన్ రెడ్డి కరోనా క్లిష్ట సమయంలోనూ ప్రజల వెంటే ఉన్నారని, దేశంలో ఎవరూ అమలుచేయనన్ని సంక్షేమ పథకాలను విజయవంతంగా అమలు చేస్తున్న ఘనత జగనన్నకే దక్కిందన్నారు. ప్రతి నెలా ఒకటో తేదీ వేకువజామున ఐదు గంటలకే పింఛన్ అందించిన ఏకైక సీఎం జగన్మోహన్ రెడ్డి అన్నారు. జగన్మోహన్ రెడి సీఎం కావాలంటే మురళి అన్నను గెలిపించుకోవాలన్నారు. అలాగే కేంద్ర నిధుల కోసం ఎంపీ గురుమూర్తి ని గెలిపించాలన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థి మేరిగ మురళీధర్ మాట్లాడుతూ ఈ ప్రాంత సమస్యల పరిష్కారానికి మీలో ఒకడినై కృషి చేస్తానన్నారు. ప్రజలలో వైసీపీకి ఉన్న ఆదరణ చూస్తుంటే చాలా సంతోషంగా ఉందన్నారు. శ్యామ్ ప్రసాద్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అంతకుముందు కొత్తపాలెం, గోవిందపల్లి, సిద్ధవరం, ఉత్తమ నెల్లూరు, కర్లపూడి, దొరువుకట్ట, అల్లంపాడు, ఉచ్చూరువారి పాలెం గ్రామాలలో పర్యటించారు. ఈ కార్యక్రమంలో వాకాడు మండల వైసీపీ నాయకులు, మూలి కిషోర్ రెడ్డి, ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# వివిధ పార్టీల నుంచి కూనంనేని సమక్షంలో సిపిఐలో చేరిక.

**నియోజకవర్గాన్ని సమగ్రంగా అభివృద్ధి చేసుకుందాం.**

**ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు.**



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 16,**వివిధ పార్టీల నుంచి సుజాతనగర్ మండలం, కోమటిపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన పలువురు నాయకులు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సమక్షంలో సిపిఐలో చేరారు. మంగళవారం సిపిఐ జిల్లా కార్యాలయం, శేషగిరి భవన్ నందు జగిరిన సుజాతనగర్ మండల ముఖ్య కార్యకర్తల సమావేశం సందర్బంగా వీరికి కూనంనేని పార్టీ కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించారు, ప్రాథమిక సభ్యత్వాన్ని అందజేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యేగా గెలిసిన అనతికాలంలో నియోజకవర్గంలో వివిధ పథకాల క్రింద మంజూరైన నిధులతో రోడ్లు, డ్రైనేజీల నిర్మాణాలు పూర్తి చేశామని, ఇంకా కొన్ని నిర్మాణ దశలో ఉన్నాయన్నారు. భవిషతులు మరిన్ని అభిరుద్ధి పనులు చేపడతామని, ప్రజలకు ఏ ఇబ్బంది వచ్చిన తన దృష్టికి తేవాలన్నారు. నూతనంగా పార్టీలో చేరుతున్న నాయకులు అనుబంధ ప్రజా సంఘాల్లో భాద్యత తీసుకొని సమస్యల పరిస్కారం కోసం కృషి చేయాలనీ సూచించారు. కార్యక్రమంలో నాయకులు భూక్యా దస్రు, వాసిరెడ్డి మురళి, జక్కుల రాములు, భూక్యా శ్రీను, కేశవరావు, దండు సురేష్, మంగ్యా, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# వడదెబ్బతో ఉపాధి కూలి వెంకటమ్మ మృతి.



● నివాళులర్పించిన ఎమ్మెల్యే కూనంనేని.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),ఏప్రిల్ 16,**వడదెబ్బకు గురై చుంచుపల్లి మండలం, పెనుబల్లి గ్రామానికి చెందిన ఉపాధి హామీ కూలి, గిరిజన మహిళా బూరుగు వెంకటమ్మ (55) మంగళవారం మృతవాత పడింది. విషయం తెలుసుకున్న స్థానిక శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా పెనుబల్లి గ్రామంలోని వెంకటమ్మ గృహాన్ని సందర్శించి నివాళులర్పించారు, కుటుంబ సభ్యులకు సానుభూతి ప్రకటించారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ వేసవి యెండల తీవ్రత రోజురోజుకు పెరుగుతోందని, ప్రమాదకర పరిస్థితులు ఏర్పడ్డాయని అన్నారు. అధికారులు పనులు జరిగే ప్రాంతాల్లో వేసవి రక్షణ చర్యలు చేపట్టాలని, వారికి కావాల్సిన రెస్టు షెల్టర్లు, టెంట్లు, త్రాగునీరు, ఓ ఆర్ ఎస్, ప్రాథమిక చికిత్స కిట్లు అందుబాటులో ఉంచాలని సూచించారు, జరిగిన సంఘటనను ఫోన్ ద్వారా అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. మృతురాలి కుటుంబ కుటుంబానికి ప్రభుత్వం రూ. 20 లక్షల నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని, ఉపాధి అధికారులు పనులు జరిగే క్షేత్రాలను సందర్శించి పనులను, రక్షణ చర్యలను పర్యవేక్షించాలని కోరారు. జిల్లా కలెక్టరు తో తోపాటు సంబంధిత జిల్లా అధికారులు ఉపాధి పనులపై దృష్టి సారించి కూలీలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చర్యలకు ఆదేశించాలని కోరారు. నివాళులర్పించిన వారిలో నాయకులు నిమ్మగడ్డ వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచి రెడ్డి శ్రీను, నర్సింహారావు, భూలక్ష్మి, భద్రమ్మ, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

# రామనవమికి పటిష్టమైన బందోబస్త్ ఏర్పాట్లు. -ఎస్పీ రోహిత్ రాజు.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 16,**
బందోబస్తుకు విచ్చేసిన పోలీసు అధికారులు మరియు సిబ్బంది తమకు కేటాయించిన ప్రదేశాలలో బాధ్యతగా విధులు నిర్వహించాలి.
జిల్లా ఎస్పీ రోహిత్ రాజు శ్రీరామనవమి సందర్భంగా మన జిల్లాతో పాటు వివిధ జిల్లాల నుంచి బందోబస్తు విధులకు హాజరయ్యే సిబ్బందితో సమావేశమ య్యారు. ఈ సందర్భంగా తమకు కేటాయించిన విధులను గురించి వారికి స్పష్టంగా వివరించారు. ఈ సమావేశంలో పాల్గొన్న అధికారులకు జిల్లా ఎస్పీ కొన్ని సూచనలు చేశారు. రామ నవమికి హాజరైన పోలీసు అధికారులు, సిబ్బంది తమ కేటాయించిన ప్రదేశాలలో బాధ్యతగా విధులు నిర్వహించాలని సూచించారు. విధుల పట్ల ఎవరూ నిర్లక్ష్యంగా వ్యవహరించ వద్దని తెలియజేశారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా సంబంధిత అధికారులతో సమన్వయం పాటిస్తూ సమయస్ఫూర్తితో నడుచుకోవాలని తెలియజేశారు. ట్రాఫిక్ నియంత్రణ విషయంలో ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ భక్తులకు అసౌకర్యం కలుగకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ టి.సాయి మనోహర్ భద్రాచలం ఏఎస్పి పరతోష్ పంకజ్ ఐపిఎస్,ఏఆర్ అడిషనల్ ఎస్పీ విజయబాబు, ట్రైనీ ఐపిఎస్ విక్రాంత్ సింగ్ మరియు పోలీస్ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

# అమరుడు కామ్రేడ్ కోరం జగ్గయ్య ఆశయాలను కొనసాగిస్త- మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్



**సి కే న్యూస్ వైరా నియోజకవర్గ న్యూస్ ప్రతినిధి బాదావత్ హాతిరాం నాయక్:**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ మండలంలిసిపిఐ ఎంఎల్ మాస్ లైవ్ ప్రజాపందా సీనియర్ నాయకుడు కామ్రేడ్ కోరం జగ్గయ్య సమస్మరణ సభ పాత అంజనాపురం గ్రామంలో మండల కార్యదర్శి భానోత్ ధర్మ అధ్యక్షతన జరిగిన సభలో పార్టీ రాష్ట్ర నాయకులు ఇల్లందు మాజీ ఎమ్మెల్యే కామ్రేడ్ గుమ్మడి నరసయ్య పాల్గొని మాట్లాడుతూ కామ్రేడ్ జగ్గయ్య గత 30 సంవత్సరాలుగా పార్టీలో చురుకైన కార్యకర్తగా కొనసాగుతూ సుజాతనగర్ మండలం పాత అంజనాపురం గ్రామంలో పోడు భూమి వ్యవసాయ కూలీ ఉపాధి కూలీలు గిట్టుబాటు ధరలు అనేక సమస్యలపై పార్టీ ఆధ్వర్యంలో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమాలలో ప్రజలను కదిలించడంలో చురుకైన పాత్ర పోషించారని అతని కురిసి పార్టీలో ఉన్నతమైన లక్ష్యంతో పనిచేశారని అతని మరణం విప్లవ పార్టీకి ప్రజా ఉద్యమాలకు తీరని లోటని అన్నారు ప్రస్తుతం దేశంలో మతోన్మాద ప్రమాదం పొంచి ఉన్నదని రోజు రోజుకి నరేంద్ర మోడీ ప్రభుత్వం క్రిస్టియన్లు మైనార్టీలు వెనకబడ్డ వర్గాలపై అనేక దాడులు చేస్తుందని ప్రశ్నించే ప్రతి వ్యక్తిని ఉప చట్టాల కింద అక్రమంగా కేసులు పెట్టి జైలలో పెడుతుందని ఈ నిర్బంధ కాండాకు వ్యతిరేకంగా పాసిజానికి వ్యతిరేకంగా బలమైన ప్రజా పోరాటాలు నిర్వహించడమే కామ్రేడ్ జగ్గయ్యకు అర్పించే నిజమైన నివాళి అని గుమ్మడి అన్నారు ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కృష్ణ మాచర్ల సత్యం మండల కార్యదర్శి బానోతు ధర్మ ఐ ఎఫ్ టు యు జిల్లా నాయకులు వై గోపాలరావు లక్ష్మీదేవి పల్లి మండల కార్యదర్శి గుగులోత్ రామచందర్ ఈసం పాపయ్య పోలె బోయిన కేశవరావు నాగభూషణం సులోచన లక్ష్మీ రజాక్ పార్టీ డివిజన్ నాయకులు కే వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు కామ్రేడ్ కోరం జగ్గయ్య చిత్రపటానికి నాయకులు పూలమాలవేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో పార్టీ గ్రామ శాఖ సభ్యురాలు కోరం జగ్గన్న సతీమణి కోరం మాణిక్యమ్మ పాల్గొన్నారు ఇట్లు బానోత్ ధర్మ మండల కార్యదర్శి

# టిఆర్ఎస్ పార్టీ బిజెపి పార్టీ లు రెండు ఒకటే ప్రతి కాంగ్రెస్ కార్యకర్త ఈ విషయం గమనించాలి.

● ఎంపీ అభ్యర్థిగా చామల కిరణ్ కుమార్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలి.
● పాల్గొన్న వలిగొండ మండలం సీనియర్ నాయకులు.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఏప్రిల్ 16.**
యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని బోనగిరి పార్లమెంటు ముఖ్య కార్యకర్తల సమావేశం భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించినారు ముఖ్య అతిథులుగా పార్లమెంటు ఇన్చార్జి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి. మాట్లాడుతూ. రాష్ట్రంలో బిజెపి పార్టీ టిఆర్ఎస్ పార్టీ ఒకటే రెండు పార్టీలను నమ్మి మోసపోవద్దు. పదేళ్ల కాలంలో టిఆర్ఎస్ పార్టీ తెలంగాణ ప్రజలను మోసం చేసి రాష్ట్రాన్ని అప్పులపాలు చేసింది. నరేంద్ర మోడీ మాయమాటలతో కాలయాపన చేసి బడుగు బలహీన వర్గాలను మోసం చేసిన వ్యక్తి ఆయన కాలంలో ధనవంతులు మాత్రమే బాగుపడ్డారు నిరుపేదల కుటుంబాలు ఆగమైనాయి ఇకనైనా వారి మాటలు నమ్మవద్దు. కాంగ్రెస్ కార్యకర్తలు ఒక సైనికుల పనిచేసి చేయ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రతి ఒక్కరు ఇంటింటికి గడపగడపకు తిరుగుతూ చామల కిరణ్ కుమార్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే భువనగిరి నియోజకవర్గం అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని ఈ సభాముఖంగా కార్యకర్తలకు వాగ్దానం చేసి మాట్లాడినారు. ఈ కార్యక్రమంలో వలిగొండ ఎంపీపీ నూతి రమేష్ రాజు జెడ్పిటిసి వాకిటి పద్మ అనంతరెడ్డి వైస్ ఎంపీపీ ఉమా బాల నరసింహ. మండల నాయకులు బద్దం సంజీవరెడ్డి మామిడి సత్తిరెడ్డి. తుమ్మల శ్రీనివాస్ తుమ్మల యుగంధర్ రెడ్డి గరిసె రవి చెరుకు శివయ్య గౌడ్ ఈతాపు రాములు పులిపాలుపుల రాములు గౌడ్ రసూల్ పాశం సత్తిరెడ్డి కనుకల కిష్టయ్య పలుసం సతీష్ గౌడ్ వంగాల అశోకు గౌడ్. మరియు జిల్లా నాయకులు మండల నాయకులు గ్రామ శాఖ అధ్యక్షులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క విజయం సాధించినందుకు

**వీరాభిమాని శ్రీ సీతారాముల ముక్కు చెల్లింపు**



**సీకే న్యూస్ ప్రతినిధి వైరా నియోజకవర్గం బాధావత్ హాతిరాం నాయక్:**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండలంలోని. తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క విజయం సాధించి ఉప ముఖ్యమంత్రి వచ్చినందుకు గాను మధిర నుండి భద్రాచలం శ్రీ సీతారాముల వారి మొక్కు తీర్చుకునేందుకు బయలుదేరిన బట్టి వీరాభిమాని కనక పూడి రామారావు అనేవీర అభిమాని ముక్కు చెల్లించేందుకు వెళు తుండగా మార్గమధ్యలో జూలూరుపాడు మండల సీనియర్ నాయకులు. రామిశెట్టి నాగేశ్వరరావు. మరియు. కొలిపాక వెంకటేశ్వరరావు. భోగ నరసింహారావు. వారి అభిమానానికి మెచ్చి ఈరోజు. మర్యాదపూర్వకంగా అల్పాహారం ఇచ్చి సాయిబాబా దేవాలయంలో ఆశ్రమము కల్పించారు.